జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

సంపుటి 12 సంచిక 166 విశాఖపట్నం | సోమవారం 1 మార్చి 2021 | 8 పేజీలు | వెల : 5.00

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

### నామినేషన్ల పునరుద్ధరణపై
## త్వరలోనే నిర్ణయం
### నిమ్మగడ్డ రమేష్



**అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి :** గుర్తింపు పొందిన రాజకీయపార్టీలతో ఎస్ఈసీ నిమ్మగడ్డ భేటీ అయ్యారు. ఈ భేటీలో టీడీపీ తరుపున మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ, మాజీ మంత్రి కల్లు రవీంద్ర, విజయవాడ పార్లమెంట్ అధ్యక్షులు నెట్టెం రఘురామ్, సీపీఐ తరుపున అక్కినేని వనజ, జల్లి విల్సన్ జనసేన తరుపున అక్కల గాంధీ పాల్గొన్నారు. వీరి అభిప్రాయాలు, సలహాలను నిమ్మగడ్డ అడిగి తెలుసుకున్నారు. దాదాపు 40 నిమిషాల పాటు ఈ సమావేశం కొనసాగింది. ఈ సందర్భంగా నిమ్మగడ్డ మాట్లాడుతూ "ఎలాంటి వివక్ష లేకుండా ఎన్నికలు నిర్వహిస్తాం. పంచాయతీ ఎన్నికల నిర్వహణ సజావుగా సాగింది. ప్రభుత్వ సిబ్బంది ద్వారానే ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయాలి. మార్చి 5లోగా ఓటర్ స్లిప్పుల పంపిణీ చేపట్టాలి. ఎన్నికల విధుల్లో వలంటీర్లు పాల్గొనకూడదు. ఎన్నికల విధుల్లో వాలంటీర్లు పాల్గొంటే క్రిమినల్ చర్యలు తప్పవు. ప్రభుత్వ విధుల్లో వాలంటీర్లు పాల్గొనవచ్చు. డబ్బు, మద్యం పంపిణీని అడ్డుకునేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేస్తాం. త్వరలోనే నామినేషన్ల పునరుద్ధరణపై నిర్ణయం తీసుకుంటాం." అని అన్నారు.

# వర్షం నీటిని ఒడిసి పడదాం
### ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



**న్యూఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి :** వేసవి సమీపిస్తున్న తరుణంలో నీటి సంరక్ష ణపై దృష్టి సారించాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. త్వరలోనే కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ 'క్యాచ్ ది రెయిన్' ప్రచారానికి శ్రీకారం చుట్టనుందని ప్రకటించా రు. నెలవారీ రేడియో కార్యక్రంలో భాగంగా 74వ 'మన్ కీ బాత్' కార్యక్రమంలో జాతినుద్దేశించి ప్రధాని ఆదివారంనాడు మాట్లాడా రు. నీటి సంరక్షణ, ఆత్మనిర్భర్ భారత్ సహా పలు అంశాలను ఆయ న ప్రస్తావించారు. మాఘమా సంలోనే హరిద్వార్ కుంభమేళా జరుపుకుంటున్నామని, మార్చి 22న నీటి దినోత్సవాన్ని జరుపుకుంటామని గుర్తుచేశారు.

**తమిళం నేర్చుకోలేకపోయా..**

ఏదైనా చేయాలనుకున్నది మీరు చేయలేకపోయారా అని వ్యక్తి కొద్ది రోజుల క్రితం తనను అడిగాడని, దానికి తనను తాను ప్రశ్నించుకున్నా నని మోదీ చెప్పారు. ప్రపంచంలోనే అతి పురాతమైన తమిళ భాష నేర్చుకునేందుకు తగిన ప్రయత్నం చేయలేకపోవడం తనను బాధిం చిన విషయమని అన్నారు.

**ఆత్మనిర్భర్ భారత్‌లో సైన్స్ పాత్ర కీలకం**

'ఆత్మనిర్భర్ భారత్'లో సైన్స్ పాత్ర కీలకమని మోదీ అన్నారు. ఆదివారంనాడు జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. సైన్స్ అభివృద్ధికి విఖ్యాత శాస్త్రవేత్త సీవీ రామన్ చేసిన కృషి శ్లాఘనీయమని అన్నారు. భారతీయ శాస్త్రవేత్తలు చేసిన కృషిని, సాధించిన ఘనత, ఇండియన్ సైన్స్‌ను నేటి యువత అధ్యయనం చేయాలని కోరారు. సైన్స్‌ను 'ల్యాబ్ టు ల్యాండ్' అనే మంత్రంతో ముందుకు తీసుకు వెళ్లాలని అన్నారు. ఇందుకు లధక్‌లోని రైతు ఉర్గోన్ వుత్సంగ్ ఒక ఉదాహరణ అని అన్నారు. ఆయన 20 వేర్వేరు పంటలను సేంద్రియ పద్ధతిలో పండిస్తున్నారని తెలిపారు. పంట వ్యర్థాలను మరో పంటకు ఎరువుగా వాడటం కూడా ప్రశంసనీయమని అన్నారు. ప్రమోద్‌జీ ఒక మంచి ఉదాహరణ ఆత్మనిర్భర్ భారత్‌కు ఎందరో సహకరిస్తున్నారని, బీహార్‌లోని బెట్టియాకు చెందిన ప్రమోద్‌జీ ఇందుకు ఒక ఉదాహరణ అని మోదీ తెలిపారు. ఢిల్లీలో ఎల్ఈడీ బల్బుల పరిశ్రమలో పనిచేసిన ప్రమోద్ జీ అక్కడే ఆ తయారీ విధానం నేర్చుకుని తన సొంతూరు లో ఎల్ఈడీ బల్బుల పరిశ్రమను స్థాపించారని తెలిపారు.

**సిలునాయక్ సేవలు ప్రశంసనీయం**

'మన్ కీ బాత్' కార్యక్రమంలో ప్రధాని ఒడిశాలోని అరఖుడకు చెందిన సిలు నాయక్ పేరు ప్రస్తావించారు. నాయక్ సార్‌గా పేరు తెచ్చుకున్న సిలు నాయక్ భద్రతా దళాల్లో చేరాలనుకునే యువకులకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నారని తెలిపారు. దేశానికి సేవ చేయాలనుకుంటున్న ఎందరికో ఆయన మార్గదర్శిగా నిలుస్తున్నారని ప్రధాని అభినందించారు.

## చెన్నై కంపెనీపై ఐటీ దాడులు
### రూ 220 కోట్ల నల్లధనం గుర్తింపు



**చెన్నై, ప్రజాపాలన ప్రతినిధి :** చెన్నైలో ఒక ప్రముఖ టైల్స్, శానిటరీవేర్ తయారీ సంస్థపై ఆదాయపన్ను శాఖ నిర్వహించిన దాడుల్లో రూ.220 కోట్ల నల్లధనాన్ని గుర్తించినట్లు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సిబిడిటి) ఒక ప్రకటనలో తెలిపింది. తమిళనాడుతోసహా గుజరాత్, కోల్‌కతాలోని 20 ప్రదేశాల్లో ఫిబ్రవరి 26న ఐటి దాడులు జరిపిందని, రూ.8.30 కోట్లు సీజ్ చేసిందని పేర్కొంది. గత ఏడాది టర్నోవర్‌తో పోలిస్తే రూ.120 కోట్లను సక్రమంగా గుర్తించినా, మరో రూ.100 కోట్లకు సరైన లెక్కలు లేవని తెలిపింది. ఎన్నికల్లో ప్రలోభ పెట్టడానికి ఈ నగదును పంపిణీ చేయనున్నారా అనే అంశంపైనే ఆదాయపన్ను శాఖ విచారణ చేయనుందని సిబిడిటి తెలిపింది. తమిళనాడు, పుదుచ్చేరిలో ఏప్రిల్ 6న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే.

## ఇస్రో ఖాతాలో మరో కీర్తి పతాక



**నవాళ్లారంపేట/ తిరుమల/శ్రీకాళహస్తి, ప్రజాపాలన ప్రతినిధి :** శ్రీహరికోటలోని సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ నుంచి ఆదివారం ఉదయం 10.24 గంటలకు పీఎస్ఎల్వీ సీ51 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) శనివారం ఉదయం 8.54 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించింది. పీఎస్ఎల్వీ సీ 51 ద్వారా బ్రెజిల్ దేశానికి చెందిన అమెజానియా-1 ఉపగ్రహం(637 కిలోల బరువు), అమెరికాకు చెందిన స్పేస్ బీస్ ఉపగ్రహాల శ్రేణిలో 12, సాయ్-1 నానో కాంటాక్ట్ - 2 ఉపగ్రహాలు, న్యూ స్పేస్ ఇండియా పేరుతో భారత ప్రైవేట్ సంస్థలకు మిగతా 2లో..

## మరికొన్ని వారాల్లో 3, 4 వ్యాక్సిన్‌లు.. : ఎయిమ్స్ చీఫ్



**న్యూఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి :** మరికొన్ని వారాల్లో మూడు లేదా నాలుగు కరోనా వ్యాక్సిన్‌లు అందుబాటులోకి వస్తాయని.. వాటిలో నుండి ప్రజలు వ్యాక్సిన్‌ను ఎంపిక చేసుకునే అవకాశం కలుగుతుందని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) చీఫ్ రణదీవ్ గులేరియా తెలిపారు. వ్యాక్సినేషన్ కేంద్రాలను మరింతగా ప్రభుత్వం విస్తరించనుందని అన్నారు. ఒక్కో కేంద్రంలో ఒక్కో వ్యాక్సిన్‌ను ప్రజలకు అందించేందుకు ఏర్పాట్లు చేస్తోందని.. దీంతో ప్రజలు తమకు ఏ వ్యాక్సిన్ కావాలో.. ఆ వ్యాక్సిన్ కేంద్రాన్ని వారే ఎంచుకునే అవకాశం కలుగుతుందని అన్నారు. భారత్‌లో కొవాగ్జిన్, కొవిషీల్డ్‌లతో పాటు మిగతా 2లో..

## దేవాలయాల రక్షణ ప్రభుత్వానిదే కాదు.. ప్రజలది కూడా: వెల్లంపల్లి



**విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి :** హిందూ ఆచార్య సభ, సేవ్ టెంపుల్స్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, శివస్వామి, గజల్ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వెల్లంపల్లి మాట్లాడుతూ దేవాలయ రాజకీయాలతో ప్రభుత్వాన్ని అస్థిరపర్చే కుట్ర చేస్తున్నారన్నారు. జగన్ ప్రభుత్వంపై కొందరు స్వామీజీల తీరు బాధాకరమన్నారు. "దేవాలయాల రక్షణ ప్రభుత్వానిదే కాదు.. ప్రజలది కూడా. దేవాలయాలపై దాడుల కేసుల్లో 300 మందిని అరెస్ట్ చేశాం. దేవాలయాల పేరిట రాజకీయాలు చేస్తున్న వారిని స్వామీజీలు ఉపేక్షిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తుంది." అని వెల్లంపల్లి తెలిపారు.




## కుల,మత ఘర్షణలు రెచ్చగొట్టేందుకు ఆయుధంలా జాతీయ విద్యావిధానం



**తిరునేల్వి, ప్రజాపాలన ప్రతినిధి :** కేంద్రం ఏకపక్షంగా తీసుకువచ్చిన జాతీయ విద్యా విధానం 2020పై కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ విరుచుకుపడ్డారు. ఉపాధ్యాయులను, విద్యార్థులను సంప్రదించకుండానే మోడీ సర్కార్ ఈ నిర్ణయం తీసుకుందని విమర్శించారు. భారతీయ సమాజంలోకి ఒక నిర్థిష్ట భావజాలాన్ని చొప్పించేందుకు, మత ఘర్షణలను రెచ్చగొట్టేందుకు ఈ విధానాన్ని ఓ ఆయుధంలా వినియోగిస్తున్నారని వ్యాఖ్యానించారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తిరునేల్విలోని సెయింట్ జేవియర్స్ కాలేజ్ ప్రొఫెసర్‌లతో సంభాషించిన ఆయన విద్యా విధానమనేది విద్యార్థుల కోసం రూపొందిచబడిందని, దీన్ని ఉపాధ్యాయులు నిర్వహిస్తున్నారని అన్నారు. విద్యా వ్యవస్థ ఏదైనా విధానాన్ని రూపొందించాలను కుంటే... ఉపాధ్యాయులు, విద్యార్థు లతో చర్చించాలని అన్నారు. కాని అలా జరగలేదని విమర్శించారు. నూతన విద్యావిధానమనే సంస్థలో అధికారం కేంద్రీకృతమైందని..ఇది విద్యా వ్యవస్థను దెబ్బతీస్తుందని వ్యాఖ్యానించారు. ఇది భారత సంస్కృతిపై నిర్థిష్ట భావజాలాన్ని చొప్పించేందుకు, కుల,మత ఘర్షణలకు ఓ ఆయుధంలా మారుతుందని అన్నారు. ఆర్థికంగా బలంగా ఉన్న వారే విద్యను అభ్యసించగలరని తాను విశ్వసించనని, రాష్ట్రంలో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే... విద్యలో స్కాలర్‌షిప్‌లు తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని హామీనిచ్చారు. మత, రాజకీయాల మధ్య వ్యత్యాసంపై ఎదురైన ప్రశ్నకు సమాధానమిస్తూ.. కేంద్రంపై విరుచుకుపడ్డారు. మతాల గురించి ఉపన్యసించే సమయంలో అన్ని మతాల గురించి ప్రస్తావిస్తారని, ద్వేషం, కోపాన్ని జయించే ఆలోచలనలు ఉన్నంత కాలం సమస్యలు రావు కానీ...ఎప్పుడైతే మీ మతం గురించి నోరు మెదపడం మానేస్తామో అప్పుడే అసలు సమస్య మొదలు అవుతుందన్నారు. హిందూ మతానికి ప్రాతినిధ్యం వహిస్తున్నామని మోడీ సర్కార్ చెబుతుందని, కానీ..వారు చేసే ఆలోచనలు ఆ మతంతో సంబంధం ఉండవని విమర్శించారు. హిందూ మతంలో ఎక్కడా హింస చేయమని, అవమానించమని ఉండదని చురకలు అంటించారు.

## ఇస్రో ఖాతాలో మరో కీర్తి పతాక

(మొదటిపేజీ తరువాయి)

చెందిన సతీష్ ధవన్ శాట్, సింధు నేత్ర, దేశంలోని మూడు వర్సిటీలకు చెందిన శ్రీ శక్తి శాట్, జిట్ శాట్, జీహెచ్ఆర్‌సీఈ శాట్‌లను అంతరిక్షంలోకి పంపిస్తున్నారు. వీటిలోని ఒక శాటిలైట్‌లో తొలిసారిగా మోదీ ఫొటో, భగవద్గీత అంతరిక్షంలోకి పంపిస్తున్నారు.

**వైఎస్ జగన్ అభినందనలు..**

ఇస్రో శాస్త్రవేత్తలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సీఎం జగన్ ఆకాంక్షించారు.

## మరికొన్ని వారాల్లో 3, 4 వ్యాక్సిన్‌లు.. : ఎయిమ్స్ చీఫ్

(మొదటిపేజీ తరువాయి)

రష్యా వ్యాక్సిన్ స్ఫుత్నిక్, కాడిలా హెల్త్‌కేర్‌కి చెందిన జైకోవ్–డి వ్యాక్సిన్‌లు కూడా అత్యవసర వినియం కింద ఆమోదం పొందాయని అన్నారు. భారత్‌లో ఆరు రాష్ట్రాల్లో కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో.. అత్యవసరంగా టీకాలు వేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఇప్పటివరకు వ్యాక్సిన్‌లు పొందినవారి సంఖ్య అధికమే అయినప్పటికీ.. మన జనాభాతో పోల్చుకుంటే తక్కువేనని అన్నారు. దీంతో వ్యాక్సినేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, ఈ కార్యక్రమంలో ప్రైవేట్ రంగానికి కూడా భాగస్వామ్యం కల్పిస్తేనే అది సాధ్యమవుతుందని అన్నారు. భారత్‌లో ఆగస్టు నాటికి 135 కోట్ల జనాభాలో 30 కోట్ల మందికి టీకాలు వేయాలని ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. పెద్ద సంఖ్యలో టీకాలు వేయగలిగితే .. కేసులను తగ్గించలేకపోవచ్చు. కానీ యాక్టివ్ కేసుల సంఖ్యను, మరణాల రేటును తగ్గించవచ్చని అన్నారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో వ్యాక్సిన్ ఒక్కో డోసు రూ. 250 కి లభిస్తుందని..60 ఏళ్లు పైబడిన వారికి, ఇతరత్రా అనారోగ్య సమస్యలు ఉన్న 45 ఏళ్ల వారికి ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉచితంగా లభిస్తుందని అన్నారు. జనవరి 16న ప్రారంభమైన వ్యాక్సినేషన్ డ్రైవ్ ఊహించిన దానికంటే తక్కువగా కొనసాగిందని.. ఫ్రంట్‌లైన్ వర్కర్స్ వ్యాక్సిన్ తీసుకునేందుకు ముందుకు రాలేదని అన్నారు. టీకాలు వేసుకున్న వారిలో కేవలం 11 శాతం మంది మాత్రమే భారత్ బయోటెక్, ప్రభుత్వం సంయుక్తంగా అందిస్తున్న కొవాగ్జిన్‌ను ఎంపిక చేసుకున్నారని అన్నారు.

**జాన్సన్ అండ్ జాన్సన్ వ్యాక్సిన్‌కు అమెరికా ఆమోదం**

కాగా, జాన్సన్ అండ్ జాన్సన్ రూపొందించిన కరోనా వ్యాక్సిన్‌కు కూడా అమెరికా అత్యవసర వినియోగం కింద ఆమోదం తెలిపింది. సింగిల్ డోస్‌తో కూడిన ఈ వ్యాక్సిన్ కరోనాతో పాటు కొత్త వేరియంట్స్‌లను కూడా సమర్థవంతంగా ఎదుర్కోగలదని ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌డిఎ) తెలిపింది. ఇది అమెరికన్‌లకు ఉత్సాహంకలిగించే వార్త అని, కరోనా సంక్షోభానికి ముగింపుపలికే మా యత్నాల్లో ప్రోత్సాహకరమైన అభివృద్ధి అని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఒక ప్రకటనలో తెలిపారు. వైరస్ కొత్త వేరియంట్స్‌తో ముప్పు పొంచి ఉందని, వ్యాక్సిన్ తీసుకోవడంతో పాటు భౌతిక దూరం, మాస్క్ ధరించడం వంటి కరోనా ప్రోటోకాల్స్‌ను పాటించాలని ఆయన అమెరికన్‌లకు విజ్ఞప్తి చేశారు.

## చిత్తూరులో టీడీపీ కీలక నేత అరెస్ట్



**చిత్తూరు, ప్రజాపాలన ప్రతినిధి :** చౌడేపల్లి మండలం టీడీపీ అధ్యక్షుడు రమేష్‌రెడ్డిని పుంగనూరు పోలీసులు అరెస్ట్ చేశారు. ఓ పాత కేసుకు సంబంధించి రమేష్‌రెడ్డిపై 447,452,324,354బి,506,509 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. సెక్షన్ 41 నోటీసు ఇవ్వకుండా పోలీసుల అరెస్ట్‌పై రిమాండ్‌కు జడ్జి అంగీకరించలేదు. కోర్ట్ ఆవరణలో రమేష్‌రెడ్డికి సెక్షన్ 41 నోటీసు ఇచ్చి అరెస్టుకు పోలీసులు సిద్ధపడ్డారు. రమేష్‌రెడ్డి అరెస్టును న్యాయవాది అడ్డుకున్నారు. అరెస్టుకు 24 గంటల ముందు నోటీసు ఇవ్వాలని పోలీసులతో రమేష్ రెడ్డి తరపున లాయర్ వాదించారు. రమేష్‌రెడ్డి అక్రమ అరెస్ట్‌పై టీడీపీ కార్యకర్తల ఆందోళనకు దిగారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

# వెన్నెల నీడలు గ్రంథాన్ని ఆవిష్కరించిన డాక్టర్ గూడూరి సీతామహాలక్ష్మీ









**విశాఖపట్నం (ప్రజాపాలన ప్రతినిధి ) :** సావిత్రిబాయిపూలే ఎడ్యుకేషనల్ & చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్థాయిలో తానా కవితల పోటీలలో ప్రథమ బహుమతి సాధించిన స్పెక్ట్ ట్రస్టీ,రచయిత్రి స్వర్ణ శైలజ రచించిన వెన్నెలనీడలు కథల సంపుటిని సావిత్రిబాయిపూలే ఎడ్యుకేషనల్ & చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు డాక్టర్ గూడూరి సీతా మహాలక్ష్మి ఆవిష్కరించారు.విశాఖపట్నం పౌర గ్రంథాలయం లో జరిగిన ఒక కార్యక్రమంలో డాక్టర్ గూడూరి సీతామహాలక్ష్మీ గ్రంథాన్ని ఆవిష్కరించి రచయిత్రి స్వర్ణ శైలజను సత్కరించారు. రె కార్యక్రమంలో అతిథులుగా విజయ్ కుమార్, బాబూరావు , బండి సత్యనారాయణ, గుండనా జోగారావు,భాగవతుల శశి బాల, పెబ్బలి హైమవతి తదితరులు పాల్గొన్నారు.

## 'బాంసెఫ్ పైవేటీకరణ -రిజర్వేషన్ల పై ప్రభావం : ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ ఉద్యోగుల భవిష్యత్తు' అంశం పై సదస్సు






**విశాఖపట్నం 28 ఫిబ్రవరి ప్రజాపాలన ప్రతినిధి :** బాంసెఫ్ పైవేటీకరణ -రిజర్వేషన్ల పై ప్రభావం :ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ ఉద్యోగుల భవిష్యత్తు "అనే అంశం పై ఏర్పాటు చేసిన సదస్సు కు హాజరై సందర్భంగా పాడేరు మాజీ ఎమ్మెల్యే లకే రాజారావు,విశాఖ ఉక్కు -ఆంధ్రుల హక్కు ని ఈ దేశంలో ని మెజారిటీ ప్రజలుయిన ఎస్సి, ఎస్టీ,బిసి, మైనారిటీ ప్రజలకు మేలు జరగాలంటే..ఈ దేశ సంపదకు మూల స్తంబాలయిన రక్షణరంగం, రైల్వే, స్టీల్ ప్లాంట్ ఘనులు, ఆయిల్ పవర్, నీరు, భారీ పరిశ్రమలు మొదలైన రంగాలన్నీ ప్రభుత్వం అధీనం లో ఉండి వాటి సంపద ప్రజలందరికీ సమానంగా దక్కాలని అనడు బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం లో పొందుపరచారు ఈ నాడు మనువాద ప్రభుత్వలు తూట్లు పొడిచి మానవ హక్కులకు భంగం కలుపి స్తున్నారుని ఆవేదన వ్యక్తం చేశారు,

ఈయొక్క కార్యక్రమం లో బహుజన రచయిత వేదిక అధ్యక్షులు దళిత కవి విశ్లేసకులు నూకతోటి బాబురావు, బహుజన కవి ఠాగూర్, ఈయొక్క కార్యక్రమం కు కొలాబత్తుల సత్యం, అధ్యక్షత వహించారు వీరేశం, రాధికా,రవేష్, అంబేద్కర్, బాంసెఫ్ బాక్వార్డ్ (ఎస్సి, ఎస్టీ, ఓబిసి )అండ్ మైనార్టీ కమ్యూనిటి ఎంప్లాయిస్ పెడరెషన్ వైజాగ్ నాయుకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## జీఎస్టీలోకి పెట్రోలియం ఉత్పత్తులు..?





**న్యూఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి :** దేశంలో పెట్రోలియం ఉత్పత్తుల ధరలు మళ్లీ ఆకాశాన్ని తాకుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా మళ్లీ ఒకప్పటి ప్రతిపాదన మళ్లీ తెరమీదకొచ్చింది. అదే పెట్రోల్, డీజిల్ వంటి పెట్రోలియం ఉత్పత్తులను జీఎస్టీ పరిధిలోకి చేర్చడం. కేంద్ర స్థాయిలో తాజా పరిణామాలు చూస్తుంటే త్వరలో పెట్రోలియం ఉత్పత్తులను జీఎస్టీ పరిధిలోకి తీసుకొస్తున్నట్లు కేంద్రం ప్రకటించినా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదని అనిపిస్తోంది. కేంద్ర ఆర్థిక సలహాదారు కేవీ సుబ్రహ్మణియన్ ఆదివారం చేసిన వ్యాఖ్యలు ఈ అనుమానాలకు మరింత ఊతం ఇస్తున్నాయి. ఫిక్కీ ఎఫ్ఎల్ఓ(మహిళా విభాగం) ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సుబ్రహ్మణియన్ మాట్లాడారు. పెట్రోలియం ఉత్పత్తులను జీఎస్టీ పరిధిలోకి తీసుకువచ్చే ప్రతిపాదన కు తాను మద్దతు తెలుపుతున్నట్లు సుబ్రహ్మణియన్ పేర్కొన్నారు. అయితే దీనిపై నిర్ణయం జీఎస్టీ కౌన్సిల్ మాత్రమే తీసుకుంటుందని అన్నారు. 'పెట్రోలియం ఉత్పత్తులను వస్తు సేవల పన్ను(జీఎస్టీ) పరిధి లోకి తీసుకురావడం మంచి ప్రతి పాదన. అయితే, దీనిపై నిర్ణయాధి కారం మాత్రం జీఎస్టీ కౌన్సిల్‌దే' అని కేవీ సుబ్రమణియన్ అన్నారు. ఆహార ద్రవ్యోల్బణం కారణంగా దేశంలో ద్రవ్యోల్బణ పరిస్థితులు పెరిగాయని అభిప్రాయపడ్డారు. ఈ మధ్యనే కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కూడా దీనిపై ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. పెట్రోలియం ఉత్పత్తులను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన ్కు కోరారు. ఇప్పుడు ఆర్థిక సలహాదారు సుబ్రహ్మణియన్ కూడా అలాంటి వ్యాఖ్యలే చేయడం చర్చనీయాంశం గా మారింది. ఈ క్రమంలోనే జీఎస్టీ కౌన్సిల్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

## 2జీ, 3జీ, 4జీ.. ఇవన్నీ తమిళనాడులో ఉన్నాయి: అమిత్ షా



**చెన్నై, ప్రజాపాలన ప్రతినిధి :** తమిళనాడులో 2జీ, 3జీ, 4జీ ఉన్నాయని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా తెలిపారు. 2జీ అంటే రెండు తరాల మారన్ కుటుంబం, 3జీ అంటే మూడు తరాల కరుణానిధి కుటుంబం, 4జీ అంటే నాలుగు తరాల గాంధీ కుటుంబమని వ్యాఖ్యానించారు. విలుప్పురంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్, డీఎంకేపై అమిత్ షా మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ రూ.12 లక్షల కోట్ల స్కామ్‌కు పాల్పడిందని, ఆ సమయంలో డీఎంకే కూటమిగా ఉన్నదని ఆరోపించారు. ఒక వైపు అన్నాడీఎంకే, ఎన్డీయే పేదల సంక్షేమం గురించి ఆలోచిస్తుండగా, మరోవైపు డీఎంకే, కాంగ్రెస్ అవినీతిపరులని, విభజన రాజకీయాలకు పాల్పడుతున్నారని అమిత్ షా విమర్శించారు. రాహుల్ బాబాను పీఎం, స్టాలిన్ ఉదయనిధిని సీఎం చేసేందుకు సోనియా గాంధీ ఆందోళన చెందుతున్నారని దుయ్యబట్టారు. దేశంలో పురాతన, తియ్యని భాష అయిన తమిళంలో మాట్లాడలేకపోవడంపై అమిత్ షా విచారం వ్యక్తం చేశారు. దీనికి తాను క్షమాపణలు కోరుతున్నానని అన్నారు.

# జమిలీ ఎన్నికలు తథ్యం.. టీడీపీ గెలుపు ఖాయం : కోట్ల

**కర్నూలు, ప్రజాపాలన ప్రతినిధి :** జమిలీ ఎన్నికలు రావడం తథ్యమని.. ఆ ఎన్నికల్లో టీడీపీ గెలవడం ఖాయమని కేంద్ర మాజీ మంత్రి, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి జోస్యం చెప్పారు. ఆదివారం నాడు డోన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన.. ఏపీలో పంచాయతీ ఎన్నికలు ఎక్కడా ప్రశాంతంగా జరగలేదన్నారు. 'వైసీపీ నాయకులకు చేతగాక పోలీసులను అడ్డంపెట్టుకొని పంచాయతీ ఎన్నికల్లో గెలిచారు. మున్సిపల్ ఎన్నికలు పోలీసులు– టీడీపీ మధ్య జరుగుతున్నాయి. వెంకటనాయుని పల్లెలో రాతి స్తంభాలను పగులగొట్టిన వారిపై చర్యలు తీసుకోండి. వైసీపీకి దమ్ము, ధైర్యం ఉంటే పోలీసులు లేకుండా మున్సిపల్ ఎన్నికలకు రావాలి. పోలీసులు.. వైసీపీ డ్రెస్ వేసుకొని డ్యూటీ చేస్తున్నట్లుగా ఉంది ' అని కోట్ల వ్యాఖ్యానించారు. అంతేకాదు.. పొలిటికల్ పార్టీల మధ్య పోలీసులు జోక్యం చేసుకోవడం మంచిది కాదని ఈ సందర్భంగా సూర్యప్రకాష్ హెచ్చరించారు.

## నంధ్యాల చాంబర్‌లో ఘనంగా టైలర్స్ డే



**నంద్యాల. ప్రజాపాలన ప్రతినిధి :** నంద్యాల టైలర్ ల దినోత్సవం సందర్భంగా నంద్యాల చాంబర్ లో కేక్ కట్ చేసి టైలర్ డే ఆదివారం ఘనంగా జరిపారు, ఈ సందర్భంగా జమాల్ వెల్లాను టైలర్ వడ్డె చల్లా వెంకటేష్ మాట్లాడుతూ టైలర్ల అంతా ఏకమై తమ హక్కుల కోసం పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు, టైలర్ లకు ఇంటి స్థలాలు కేటాయించి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు, టైలర్లకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్ డైరెక్టర్లను నియమించలన్నారు, టైలరింగ్ తో జీవనం కొనసాగిస్తున్న మహిళల టైలర్లుకి పెన్షన్ సౌకర్యం కల్పించాలని, అదేవిధంగా మహిళలకు బ్యాంకుతో సంబంధం లేకుండా రుణ సదుపాయాలు కలిగించలన్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు టైలర్లను ఆదుకోవాలని కోరారు,ఈ సమావేశంలో లో సుబ్బయ్య జమాల్ భాషా చంద్ర శీను తదితరులు పాల్గొన్నారు,

# టీచర్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యెర్రాకుల తులసిరామ్‌ని అఖండ మెజారిటీతో గెలిపించాలి



### గోదా జాన్ పాల్ మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్

**విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి :** విజయవాడ హెూటల్ ఐలాపురం లో జరిగిన ఆత్మీయ సదస్సు లో మలమహనాడు రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు గోదా జాన్ పాల్ పాల్గొని మాట్లాడుతూ బహుజన వాది పూలె అంబెడ్కర్ ఆశయ సాధకుడు ప్రముఖ న్యాయవాది యర్రాకుల తులసిరామ్ నేడు గుంటూరు కృష్ణ జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ లో నిలబడి దళిత గిరిజన బహుజన మైనారిటీ వర్గాల పక్షాన ఈ స్వతంత్ర అభ్యర్థిని అఖండ మెజార్టీతో గెలిపించి స్వతంత్ర భారత దేశంలో ఇప్పటి వరకు జరిగిన ప్రతి ఎన్నికలలో డబ్బు అధికారం కుల ప్రభావంతో ఎన్నికలు జరిగితే నేటి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు మహాత్మ జ్యోతిరావు పూలే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఆలోచనా విధానంతో ముందుకెళ్లి వ్యక్తి నీ గెలిపించే బాధ్యత ప్రతి బహుజన బిడ్డ తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సందర్భంగా రెండు జిల్లాలో ఉండే ప్రతి ఒక్క ఓటర్ ను ప్రభావితం చేసేలా ప్రచారం ఉండాలని ఆ ప్రచారం ఉద్యోగస్తులు ఉపాధ్యాయులు విద్యార్థుల సమస్యలపై పని చేసే సత్తా తులసీరామ్ కి మాత్రమే ఉందని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులు ప్రతి పౌరుడికి అందే దిశగా లేవని ఆ యొక్క రాజ్యాంగాన్ని కట్టుబడి తులసి రామ్ గారు పని చేస్తారని ఈరోజు ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి నాయకుడు ఒక కార్యకర్త లాగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ ఆత్మీయ సదస్సు లో స్వతంత్ర అభ్యర్థి తులసిరామ్ గారితో పాటు బహుజన జేఏసీ నాయకులు దోంతా సురేష్ దళిత సీనియర్ నాయకులు భాగతసింగ్, మలమహనాడు మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షుడు మూరతోటి సామి యేలు, పామర్రు నియోజకవర్గ అధ్యక్షుడు దర్శి శ్రీనివాస్ గాంధి, జంగం ఉదయ్, గోదా స్టీవెన్సన్ ,వివిధ మహిళ మరియు సంఘాల నాయకులు పాల్గొన్నారు ..

## ఉ.సా. స్మారక సంచిక ఆవిష్కరణ



**పొన్నూరు, ప్రజాపాలన ప్రతినిధి :** పీడిత ప్రజల విముక్తి కోసం జీవితాంతం పోరాడి ప్రాణాలర్పించిన మన కాలపు మహా మేధావి ఉప్పుమావులూరి సాంబశివరావు ( ఉ.సా. ) అని బహుజనకెరటాలు వ్యవస్థాపకుడు పల్నాటి శ్రీరాములు అన్నారు. ఆదివారం ఉ.సా. స్వగ్రామం బ్రాహ్మణకోడూరులో జరిగిన ఉ.సా. 70వ జయంతి సభలో శ్రీరాములు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మహాజన నాయకుడుగా, పాటల రచయితగా, కవిగా, గొప్ప ఉపన్యాసకుడుగా, ఎదురీత సంపాదకుడుగా, గాయకుడుగా ఉ.సా బహుముఖంగా బహుజనులకు సేవలు అందించాడని శ్రీరాములు కొనియాడారు. బహుజనకెరటాలు ఉ.సా స్మారక సంచికని ఉ.సా . సోదరుడు సుబ్బారావు ఆవిష్కరించారు. పంచాయతీ కార్యదర్శి వేముల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో ఆలిండియా ఎరుకల హక్కుల పోరాట సమితి ఎ.పి.రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.మోహన్ కుమార్ ధర్మ, డాక్టర్ సాంబశివరావు, ప్రభాకరరావు, ప్రేమ్ కుమార్, పాల్గొన్నారు.

## క్రీడాకారులు ప్రోత్సాహం అవసరం :జక్కా.



**పొన్నూరు, ప్రజాపాలన ప్రతినిధి :** ప్రోత్సాహకులు ఉంటేనే క్రీడాకారులు తయారవుతున్నారని, లేకపోతే ఎంతో నైపుణ్యం కలిగిన క్రీడాకారులు సైతం మట్టిలో మాణిక్యాలు లా మరుగున పడి పోతున్నారని జాతీయ కబడ్డీ మాజీ క్రీడాకారుడు జక్కా శ్రీనివాస్ అన్నారు. మార్చి 15-18వరకు కర్నూలు జిల్లా డోన్ లోజరిగే రాష్ట్ర స్థాయి బాల,బాలికల కబడ్డీ పోటీలకు గుంటూరు జిల్లా జట్ల ఎంపిక కోసం ఆదివారం స్థానిక నిడుబ్రోలు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల మైదానం వేదిక గా మారింది. ఈ కార్యక్రమానికి నడుం బిగించి నాయకత్వం వహించిన జక్కా శ్రీనివాస్ క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు పలువురు మాజీ క్రీడాకారులు,ఫిజికల్ డైరెక్టర్లు, క్రీడా ప్రోత్సాహకులను సన్మానించారు. వారిలో జాతీయ స్థాయిలో కబడ్డీ క్రీడాకారుడు గా ఖ్యాతి గడించిన నన్నూ సాహెబ్ (పొన్నూరు),క్రీడాకారుల కు భోజనం సదుపాయాలు కల్పించిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సాంబశివరావు, విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ మనోహర్ లు వున్నారు. జిల్లా నలుమూలల నుంచి ఎంతో వ్యయ ప్రయాసలతో ఇక్కడకు విచ్చేసిన బాలబాలికల కు సేద తీర్చడం ఒక ఎత్తుఅయితే క్రీడాకారుల ఎంపిక ప్రక్రియ లో ప్రధాన భూమిక పోషిస్తున్న ఫిజికల్ డైరెక్టర్లు సేవ మరువరానివన్నారు. ఈ సందర్భంగా బాల బాలికలకు వేర్వేరుగా కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ జిల్లా జాయింట్ సెక్రెటరీ డి.నాగాఅంజనేయ రెడ్డి, అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ పి.కృష్ణమూర్తి, ఫీజికల్ డైరెక్టర్లు తిరుపతి రావు, రామారావు, సత్యనారాయణ, నరేంద్ర, చిన రాజు,పురప్రముఖులు ఎస్.ఆంజనేయులు నాయుడు, పి.రఘునాథ్ రావు, త్రినాథ్ గుప్త, సాంబశివరావు, దాసరి నారాయణ రావు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టైలర్స్ డే వేడుకలు



**పొన్నూరు, ప్రజాపాలన ప్రతినిధి :** దర్జీలకు పితామహుడు గా నిలిచిన ఎలిస్ హోవే జన్మదినాన్ని పురస్కరించుకుని టైలర్స్ డే మహోత్సవం ఆదివారం పొన్నూరు లో ఎలిస్ హవె టైలర్స్ వెల్ ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టైలర్స్ జండాను అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ బాబు ఆవిష్కరించారు. అనంతరం ఆయన అధ్యక్షత న అక్కడ జరిగిన సభలో ఏ ఐ టి యు సి పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షుడు ఆరేటి రామారావు మాట్లాడుతూ వస్త్రధారణ కు అందాలు,హంగులు దిద్దుతున్న టైలర్స్ పరుల పంచలలో ఒదిగి ఒదిగి బ్రతుకులు ఈ డిస్తున్నారన్నారు. వీరి దయనీయ పరిస్థితులను మెరుగు దిద్దాల్సిన అవసరం ఎంతయినా ఉందన్నారు. వైకాపా పట్టణ నాయకులు షేక్ నాజర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేయూత పథకం ద్వారా దర్జీలను రూ. 10వేలు ప్రోత్సాహకాలు అందివ్వడం హర్షణీయమన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ షేక్ యాసిన్ బాబా మాట్లాడుతూ ఎలిస్ హవె జన్మించిన రోజును ప్రపంచ టైలర్స్ డే గా జరుపుకోవడం ముదావహమన్నారు. షేక్ సైపుల్లా తదితరులు ప్రసంగించారు. దర్జీ వృత్తిలో సీనియర్లు, మాజీలను ఘనంగా సన్మానించారు.

# ఘనంగా టైలర్స్ డే వేడుకలు





**కారంపూడి, ప్రజాపాలన ప్రతినిధి :** పట్టణంలోని చెన్నకేశవ స్వామి దేవాలయం లో టైలర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి కారంపూడి సర్పంచ్ తేజ నాయక్ ఉప సర్పంచ్ సురె అంకారావు. వైఎస్ఆర్ సీపీ నాయకులు పాతూరి రామిరెడ్డి లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా టైలర్ యూనియన్ నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారిని ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా కారంపూడి టైలర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గతంలో పాదయాత్ర లో ఇచ్చిన హామీ మేరకు టైలరింగ్ వృత్తి మీద ఆధారపడి బ్రతికే వారికి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని అప్పటి హామీ మేరకు అందరికి అన్ని రకాల పథకాలు అందుతున్నాయని కొద్దిపాటి వారికి కొన్ని అందక ఇబ్బంది పడుతున్న వారికి కోసం కూడా అన్ని రకాలుగా కృషి చేస్తోందని అలాగే వెనుకబడిన అన్ని వర్గాల వారిని ఆదుకోవాలని వారికి విజ్ఞాపి చేశారు ఈ సందర్భంగా ముఖ్య అతిధులుగా పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ తాము కూడా రైతుబిడ్డ లమే పేద వర్గాల వారిని తమ పరిధి వరకు తమకు చేతనైనంత వరకు ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్క పేదవాడికి అండగా ఉంటామని ప్రజల తరపున ప్రభుత్వం తరఫున వారికి వారధిగా ఉంటూ దళిత పేద బడుగు బలహీన వర్గాల వారికి అందరికి అండగా ఉంటామని ప్రతి ఒక్కరికి అన్ని పథకాలు అమలు అయ్యాలా చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు ఈ కార్యక్రమంలో టైలర్ యూనియన్ మండలాధ్యక్షుడు బొంకురి శంకర్ వైస్ ప్రెసిడెంట్ ఆచారి సెక్రటరీ రహంతుల్లా రాష్ట్ర కమిటీ నాయకులు . వెంకటేశ్వర్లు .ఎస్ కే నజీర్. శ్రీను కొండ నాయక్. ఆర్ ఎస్ వెంకటేష్ నాయక్. సత్యనారాయణ. వెంకటేశ్వర్లు. శ్రీను. పవన్ కుమార్ బి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం దర్జీలను వృత్తి కార్మికులుగా గుర్తించాలి



**వేటపాలెం, ప్రజాపాలన ప్రతినిధి:** మండల టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం టైలర్స్ డే దినోత్సవ వేడు కలను దర్జీలు ఘనంగా నిర్వహించారు. వేటపాలెం మండల పరిధిలోని జబ్బార్ కాలనీలో ఉన్న అసోసియేషన్ కార్యాలయంలో కుట్టుమిషన్ సృష్టికర్త విలియవ్స్ హెూవే చిత్రపటానికి, టైలర్స్ డే విధాత కె ఎం స్వామి విగ్రహానికి పూలమాల లు వేసి నివాళులర్పించారు. అనంతరం టైలర్స్ అసోసియేషన్ జెండాని ఎగురవేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం దర్జీలను వృత్తి కార్మిలులుగా గుర్తించాలని, పెన్షన్లు, ఇళ్ళ స్థలాలు, విద్యుత్ రాయితీలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమం లో టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ధరణికోట శ్రీనివాసరావు, కార్యదర్శి అబ్దుల్ రెహమాన్, ఉపాధ్యక్షులు షేక్ హనీఫ్, కోశాధికారి ఎస్కే. సుభాని, షేక్ అయ్యుబ్ సాహెబ్, హకీమ్, నాయుబ్ రసూల్, పి. నర్సింహారావు, రఫీ, సుబ్బారెడ్డి, మండల టైలర్లు పాల్గొన్నారు.

## మావారు గెలవడం ఆనందకరం



**పొన్నూరు, ప్రజాపాలన ప్రతినిధి :** పొన్నూరు లయన్స్ క్లబ్ సభ్యుడు జాలాది యానాదిరావు ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో పొన్నూరు మండలంలోని మామిళ్లపల్లి గ్రామ సర్పంచిగా గెలుపొందారు. అలాగే మండలం లోని ఆరేమండ గ్రామానికి ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ సభ్యులు సిద్దంశెట్టి అప్పారావు సతీమణి సంజీవమ్మ సర్పంచ్ పదవికి ఎంపికయ్యారు. విరిరువురిని శనివారం రాత్రి ఆయా అసోసియేషన్ ల వారు ఘనంగా సన్మానించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కోటా శ్రీనివాసరావు నాయకత్వంలో సర్పంచ్ జాలాది యానాదిరావు ను,ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు మయూరి అబ్దుల్లా నాయకత్వంలో సర్పంచ్ సంజీవమ్మ ను సన్మానించారు. తమ సభ్యులు సర్పంచి లుగా ఎన్నికవ్వడం తమకు ఎంతో ఆనందంగా ఉందని ఆయా నాయకులు అభినందించారు.

## మత్తి కమలాకరరావు విస్తృత ప్రచారం



**విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి :** కృష్ణా -గుంటూరు జిల్లాల శాసన మండలి ఉపాధ్యాయ నియోజకవర్గం ఇండి పెండెంట్ అభ్యర్థి గా ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడు మత్తి కమలాకర రావు. ఉపాధ్యాయ ఎం. ఎల్. సి అభ్యర్థి పూర్వ పి. ఆర్. టి. యూ రాష్ట్ర అధ్యక్షులు, పూలే - అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర కో -కన్వీనర్ మత్తి కమలాకరరావు కృష్ణా జిల్లాలో మచిలీపట్నంలో గల ఉపాధ్యా యులు, అధ్యాపకులను మర్యాద పూర్వకంగా కలసి తనకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలి పించమని కోరారు. తాను ఉపాధ్యాయుడి గా పని చేసే సమయములో ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడిగా చేసిన అనుభవం తో ఉపాధ్యాయ సమస్యలన్నీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. యూనిఫైడ్ సర్వీస్ రూల్స్ సాధనకు నిరంతర కృషి ,సి. పి. ఎస్ రద్దు చేసి ఓ. పి. ఎస్ ను అమలు చేసేవిధముగా కృషి ,ఎన్నికల విధులకు హాజరయ్యే ఉపాధ్యాయ లకు వేతనం పెంచటానికి కృషి, యూనివర్సిటీ లలో దీర్ఘాకాలముగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రయివేటు టీచర్లు, లెక్చరర్లు,ప్రొపెసర్లు సమస్యలను పరష్కరించే విధముగా కృషి చేయుట,ఎయిడెడ్ పాఠశాలలు, కళాశాలలు నందు పని చేస్తున్న ఉపాధ్యాయులు, అధ్యాపకులు కు ఉన్న సమస్యలను పరిష్కరించుటకు కృషి చేయుట. ఈ కార్యక్రమం లో ఆయా విభాగముల అధివతులు, ఉపాధ్యాయులు అధ్యాపకులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదానికి గురైన బాధితకుటుంబాలకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం అందించి ఆదుకోవాలి



**నరసరావుపేట. ప్రజాపాలన ప్రతినిధి :** గుంటూరు జిల్లాలోని మండల కేంద్రమైన రొంపిచర్లలో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వలన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించి విద్యుత్ వైరు తెగిపడటం వలన మూడు ఇళ్ళు పూర్తిగా దగ్ధమై నాలుగో ఇల్లు పాక్షికంగా దెబ్బతిన్నఘటన జరగడం అత్యంత బాధాకరమని నవతరంపార్టీ నరసరావుపేట పార్లమెంట్ ఇన్ ఛార్జ్ డా. గోదా రమేష్ కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక రొంపిచర్ల మండలం నల్లగార్లపాడులోని అంబేద్కర్ నగర్ లో జరిగిన విలేకరుల సమావేశంలో రమేష్ కుమార్ మాట్లాడుతూ స్థానిక వాలంటీర్ శివకృష్ణ మరియు స్థానికులు గమనించి ఇంట్లో ఉన్న వయో వృద్దులను,చిన్నపిల్లలను ఇళ్ళలోనుండి బయటకు తెచ్చి కాపాడటమే కాకుండా ఇళ్ళలో ఉన్న గ్యాస్ తదితర సామాగ్రిని బయటకు తేవడం వలన ప్రాణనష్టం తప్పిందని తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విద్యుత్ ప్రమాద ఘటనలో చిన్న పిల్లలను,వయోవృద్దులను కాపాడిన వాలంటీర్ శివకృష్ణను అభినందిస్తున్నామని ఈ ప్రమాదంలో వాలంటీర్ శివకృష్ణ గాయపడటం దురదృష్టకరమని ఉత్తమ వాలంటీర్లకు ప్రభుత్వం ఇస్తున్న అవార్డును శివకృష్ణకు ఇచ్చేవిధంగా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని శివకృష్ణ త్వరగా కాలినగాయాలనుండి కోలుకొని యధావిధిగా విధులలో పాల్గొనాలని కాంక్షిస్తున్నామని ఈ ఘటనకు కారణమైన విద్యుత్ శాఖ ఎ.ఈ ని తక్షణమే సస్పెండ్ చేయాలని ఘటనలోని బాధిత కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 5లక్షల నష్టపరిహారం చొప్పున పూర్తిగా కాలిపోయిన మూడు ఇళ్ళకు 15 లక్షల రూపాయలు పాక్షికంగా కాలిపోయిన ఇంటికి 2 లక్షల రూపాయలు నష్ట పరిహారం తక్షణమే ప్రభుత్వం అందజేయాలని ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని రమేష్ కుమార్ ప్రభుత్వానికి సూచించారు.


**పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)**
అంబేడ్కర్ రాజనీతి మూవ్‌మెంట్ (ARM)
(An Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004
https://ambedkarrajaneethi.com E-mail : ambedkarrajaneethimovement@gmail.com

**ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి**

బహుజన మిత్రులారా !
జై భీమ్

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85% బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి.

అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సమస్యలను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటున్నాం. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాకులు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు, పూలే పోరాట పటిమతో బాబాసాహెబ్ డా॥ అంబేడ్కర్‌గారు రాజ్యంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించు కుంటూ చేయి చేయి కలిపి సాదిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపోందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) ఆశయాలలో ఏ ఒక్కటి నచ్చినా www.ambedkarrajaneethi.com వెబ్‌సైట్ ద్వారా మీ కుటుంబ సభ్యులందరు మెంబర్స్‌గా చేరండి. సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే సాధించుకొవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

**కనీసం ఏడు (7) కులాల నుండి 21 మంది ప్రతినిధులతో ప్రతి కమీటీ నిర్మాణం జరుగును.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, జోనల్, పార్లమెంట్, అసెంబ్లి, మండల స్థాయి కమిటీలలో చేరాలని అసక్తి ఉన్నవారు

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సంప్రదించగలరు.**

రాష్ట్ర కన్వీనర్ డా॥ ప్రత్యూష సుబ్బారావు 9030644440
కోశాధికారి గురజాల శ్రీనివాసరావు 9441503772

కో॥ కన్వీనర్స్ అడ్మినిస్ట్రేషన్
అమిరిశెట్టి రమాదేవి 9494153247
గుంజి నరసింహా రావు 7995914086
నమ్మి అప్పారావు 9440137451
డా॥ తమనం విజయ కుమార్ 6301825948

కో॥ కన్వీనర్స్
వేల్పుల విజయ్‌కుమార్ 8106588099
అనుశ్చంద్ర ప్రసాద్ 7989747376
పి.ఆర్.నాయక్ 6301413464
బత్తల రమణయ్య 7013098631
ఎస్.పి. పుల్లన్న 9398286877
యం. కమలాకర్ రావు 9393921011
గుడిమల్లం గిరిధర్ 9701424945
పొట్లూరి దేవి 9394668555
సొంటి నాగరాజు 9959488555
యం.డి. సలీమా 9705298059

Central Working Committee Members :
జె.బి. రాజు బహుజన IIS-vrs
కె.ఎల్.ఎన్. అల్‌మెన్ రాజు శూద్ర
చింతపల్లి గురుప్రసాద్
నేషనల్ కన్వీనర్ డా॥ కె. శివభాగ్యారావు బహుజన IRS-vrs

అంబేడ్కర్ టి.వి. డైరెక్టర్స్
డా॥ గూడూరు సీతామహాలక్ష్మీ 8008840506
డా॥ పి. పరమ శివన్ 9440077239
వేల్పుల జెస్సీదేవి
డా॥ ఎం. వెంకటేశ్వరరావు
పి. పార్వతి
అల్లాడి పున్నారావు
పి.యం. రాజు
అమిరిశెట్టి శ్రీధర్
పి. వెంకటలక్ష్మి
ఎనన్. సంధ్య

జై భీమ్ జై ఫూలే జై భారత్

# ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 1 మార్చి 2021


# ఏకపక్ష ఆంక్షలు

సామాజిక మాధ్యమాల కట్టడికి మోడీ ప్రభుత్వం గురువారం నిబంధనలు వెలువరించింది. ట్విటర్, వాట్సప్, ఫేస్‌బుక్, ఒటిటి సంస్థలు ఇష్టమొచ్చినట్లు ప్రవర్తిస్తే చట్ట రీత్యా చర్యలు తప్పవని హుంకరించింది. సోషల్ మీడియా వంటి విస్తృత ప్రజా భాగస్వామ్య అంశాలపై ఆయా సంస్థలు, సంఘాలు, రాజకీయ పార్టీలతో చర్చలు, సంప్రదింపులు జరిపి సూచనలు తీసుకొని ఉభయ తారకంగా అంతిమ నిర్ణయాలు చేయడం ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాల బాధ్యత. కాని మోడీ ప్రభుత్వం సోషల్ మీడియాపై నిబంధనల విషయంలో కనీసం పార్లమెంట్‌ను సైతం విశ్వాసంలోకి తీసుకోలేదు. మొన్ననే తొలి దశ బడ్జెట్ సమావేశాల ముగిశాయి. త్వరలోనే రెండవ విడత సమావేశాలు ఉన్నాయి. అప్పటి వరకు కూడా ఓపిక పట్టలేక ఏకపక్షంగా కేవలం పాలనాపరమైన ఉత్తర్వుల ద్వారా సోషల్ మీడియా నియంత్రణ నిబంధనలను ప్రకటించింది. ఎప్పుడో 2018లో రాజ్యసభ కమిటీల చర్చను, అప్పటి ముసాయిదాను ఇప్పుడు ఉటంకించి తాము సంప్రదింపులు జరిపామనడం ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయాన్ని సమర్ధించుకునే ప్రయత్నం తప్ప మరేం కాదు.

ఎన్నో ఏళ్ల నుంచి సోషల్ మీడియా అత్యంత ప్రభావ వంతంగా పని చేస్తుండగా, ఇప్పుడే హఠాత్తుగా దానికి హద్దులు గీయాలన్న తలంపు బిజెపి ప్రభుత్వానికి ఎందుకొచ్చిందో, వచ్చిందే తడవు ఎందుకు చెర్నాకోలు ఝుళిపించి అదుపు చేయాలనిపించిందో తెలుసుకోలేనంత అవగాహనా రాహిత్యం ప్రజలకు లేదు. 2014, 2019 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి అధికారంలోకొచ్చింది ఆ పార్టీ శ్రేణులు, అనుకూలురు పనిగట్టుకొని టార్గెట్లు పెట్టుకొని సోషల్ మీడియా వేదికలపై చేసిన ప్రచారం వల్లనేనన్నది జగమెరిగిన సత్యం. మోడీని అంత వాడు ఇంత వాడు అని ఆకాశమే హద్దుగా చిత్రీకరించింది సోషల్ మీడియా ద్వారానే. సోషల్ మీడియాను బిజెపి, మోడీ ఉపయోగించుకున్నంతగా వేరెవరూ ఉపయోగించుకోలేదు. మరి ఆ సోషల్ మీడియాపై బిజెపికి ఇప్పుడు కంపరం పుట్టడానికి కారణం సోషల్ మీడియాలో వ్యక్తమవుతున్న ప్రభుత్వ వ్యతిరేకత. వాస్తవాలు బహిర్గతం అవుతున్నాయనే భయంతోనే ఇప్పుడు కట్టడి చేయాలనుకుంటోంది. సోషల్ మీడియా అనేది స్వతంత్ర వ్యవస్థ. దానిలో కేవలం బిజెపికి అనుకూలంగా మాత్రమే ప్రచారం సాగాలని వాంఛించడం నిరంకుశ ధోరణికి పరాకాష్ట. తనకు నచ్చితేనే మంచిది లేదంటే చెడ్డది అన్న ఏకైక ప్రామాణికత ఆధారంగా సోషల్ మీడియాపై ఆంక్షలు విధించడం ప్రజాస్వామ్యంలో తగని పని.

తమ విధానాలపై నిరసనలను, అసమ్మతి అసంతృప్తులను బిజెపి ప్రభుత్వం తట్టుకోలేకపోతోంది. తీవ్ర అసహనానికి లోనవుతున్న పర్యవసానాలే స్వతంత్ర మీడియా సంస్థలు, పాత్రికేయులు, రచయితలు, మేధావులపై దేశద్రోహం, ఉపా వంటి తీవ్రాతి తీవ్ర సెక్షన్ల కింద అక్రమ కేసుల బనాయింపు. ఢిల్లీలో రైతుల ఆందోళనలపై వార్తలను ప్రజలకు అందిస్తున్న న్యూస్‌క్లిక్‌పై ఏ విధంగా ఇడి నిర్బంధం అమలైందో దేశం యావత్తూ వీక్షించింది. రైతు ఉద్యమానికి మద్దతుగా పోస్టును షేర్ చేసిన దిశా రవి విషయంలో ఢిల్లీ పోలీసులు ఎంత అనుచితంగా వ్యవహరించారో చూశాం. జర్నలిస్టులు సిద్దార్ధ వరదరాజన్, మృణాల్‌పాండే, సర్దేశాయి వంటి వారిపై కేసులు సరేసరి. బ్రిటిష్ కాలం నాడు పెట్టినట్లు రాజద్రోహం కేసులను బనాయిస్తున్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఇలాంటి కేసులు ఇష్టారీతిన నమోదవుతున్నాయి. ఉదాహరణకు ఉత్తరప్రదేశ్‌లో 2010 నుంచి ఇప్పటికి నమోదైన కేసుల్లో యోగి ప్రభుత్వం వచ్చాక పెట్టినవి 77 శాతం. నిరసన గొంతులను బిజెపి ఎంత నిరంకుశంగా నొక్కుతోందో యు.పి ఉదంతం తెలుపుతోంది. సోషల్ మీడియాలో దేశ సమైక్యత, సమగ్రతలను దెబ్బతీసే విద్రోహ వ్యాప్తి పోస్టులు పెట్టిన రాజాసింగ్, బండి సంజయ్, నకిలీ టిఆర్‌పి రేటింగ్‌లకు పాల్పడిన అర్నబ్ గోస్వామి వంటి వారు స్వేచ్ఛగా తిరుగుతున్నారు. ప్రజలకు సత్యాలను అందిస్తున్న పుర్కాయస్థ, దిశా రవి వంటి వారు నిర్బంధాల పాలవుతున్నారు. పౌరులకు రాజ్యాంగం కల్పించిన భావప్రకటనా స్వేచ్ఛ, ప్రాథమిక హక్కులకు ప్రమాదం ఏర్పడింది. ఈ పూర్వరంగంలో కేంద్రం సోషల్ మీడియాపై విధించిన ఆంక్షల అసలు లక్ష్యమేమిటో ప్రజలకు సులభంగానే బోధ పడుతోంది.

# చర్చలకు అనువైన వాతావరణం కీలకం

చర్చలకు అనువైన వాతావరణాన్ని ప్రభుత్వం ముందుగా ఏర్పాటు చేయాలని 'కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ' (కెఎంఎస్‌సి) ప్రధాన కార్యదర్శి శర్వాన్ సింగ్ పాంధేర్ వ్యాఖ్యానించారు. జనవరి 26న జరిగిన కిసాన్ పరేడ్‌లో పాల్గొన్న సంఘాల్లో ఇదొకటి. భారతీయ కిసాన్ యూనియన్ (ఏక్తా-ఉగ్రహాన్) మాదిరిగానే పంజాబ్‌లో రైతులు, వ్యవసాయ కార్మికుల్లో ఈ సంఘానికి కూడా విస్తృత మద్దతు, ఆదరణ వుంది. జనవరి 29న సింగూ నిరసన ప్రాంతంలోని కమ్యూనిటీ కిచెన్‌లో కెఎంఎస్‌సి వలంటీర్లు పని చేస్తున్నారు. ఈలోగా అల్లరి మూకలు పోలీసులతో కలిసి ఆ ప్రాంతంలోకి చొరబడి వారిపై రాళ్ళు విసిరారు. పెద్దగా నినాదాలు చేశారు. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌కి చెందిన వర్గాలు ఈ దాడికి పాల్పడ్డాయని శర్వాన్ సింగ్ తెలిపారు. రైతులను రెచ్చగొట్టడానికి, ఈ ఆందోళనకు మతం రంగు పులమడానికి జరిగిన ప్రయత్నమని వ్యాఖ్యానించారు. ఈ దాడిలో అనేకమంది వలంటీర్లు గాయపడ్డారని తెలిపారు. ఆ అల్లరి మూక కమ్యూనిటీ కిచెన్‌లో పని చేస్తున్న ఒక మహిళపై దాడి చేయగానే 22 ఏళ్ళ యువకుడు ఆత్మరక్షణ కోసం చర్యలు తీసుకున్నాడని, పోలీసులు వెంటనే తీసుకెళ్ళిపోయారని తెలిపారు. అల్లరి మూక దాడి చేసినపుడు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో చర్చలు జరగాలంటే ముందుగా సాధారణ పరిస్థితులు నెలకొనేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సి వుందని శర్వాన్ సింగ్ 'ఫ్రంట్‌లైన్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. ముఖ్య అంశాలు...

చట్టాల రద్దు, ఇతర డిమాండ్లపై చర్చించాలంటే చిన్న కమిటీ ఏర్పడాలని ప్రభుత్వం పదే పదే సూచిస్తోంది!

అటువంటి కమిటీల వల్ల ప్రయోజనం వుంటుందని మేం అనుకోవడం లేదు. చర్చలకు అనువైన వాతావరణాన్ని ప్రభుత్వం ముందుగా సృష్టించాలి. ముందుగా పరిస్థితులు సాధారణ స్థితికి రావాలి. అరెస్టయిన 120 మంది రైతులను విడుదల చేయాలి. ప్రభుత్వ ఆస్తుల విధ్వంస చట్టం, అంటువ్యాధుల నివారణ చట్టం, విపత్తు నిర్వహణా చట్టం కింద రైతు నేతలపై కేసులు దాఖలయ్యాయి. ఆందోళన జరుగుతున్న ప్రాంతాల్లో ఇంటర్‌నెట్‌ను ఇంత సుదీర్ఘకాలం ఎందుకు నిషేధించారో ప్రభుత్వం పార్లమెంట్‌కు జవాబు ఇచ్చుకోవాల్సి వుంది. మాకు వ్యతిరేకంగా వారి ఆలోచనలు, ఐడియాలు ప్రచారం చేసుకోవాల్సి వచ్చినపుడు జనవరి 26 తర్వాత ఇంటర్‌నెట్ పని చేస్తోంది. మేం మా అభిప్రాయాలు వ్యక్తం చేయాలనుకున్నపుడు చేయలేకపోయాం. ఇంటర్‌నెట్‌పై నిషేధంతో విద్యార్థులు, మీడియా సిబ్బంది...ఇలా ప్రతి ఒక్కరినీ ఇబ్బందులకు గురి చేస్తోంది. ఆందోళనలు, నిరసనలకు అనుకూలంగా ట్వీట్ చేయాలనుకున్నవారిపై ప్రభుత్వం అణచివేత చర్యలకు పాల్పడుతోంది. మా మోర్చాపై దాడి చేసే గూండాలపై మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. మా పోరాటానికి అంతర్జాతీయ ప్రముఖులు చాలామంది మద్దతిస్తున్నారు. అందులో తప్పేమీ లేదు. ఇది తమ అంతర్గత విషయమంటూ ప్రభుత్వం చెప్పడం చూస్తుంటే తాము ఎదుర్కొంటున్న ఒక రకమైన ఒత్తిడిని దౌత్య పద్ధతిలో చెప్పడంగానే వుంది. మా డిమాండ్లు నెరవేరేవరకు ఈ పోరాటం సాగుతుంది. వ్యవసాయ రంగంలో విఫలమైన ప్రయోగాలను రైతులకు విక్రయించాలని కేంద్ర వ్యవసాయ మంత్రి ప్రయత్నిస్తున్నారు. ప్రైవేటు సంస్థల ప్రాతినిధ్యం వల్ల రైతుల ఆదాయం రెట్టింపు అయినట్లైతే...బిజెపి పాలిత రాష్ట్రాలైన బీహార్, మధ్యప్రదేశ్‌లో వర్తకులు క్వింటాల్ ధాన్యాన్ని కనీస మద్దతు ధర కన్నా రు.7-8 తక్కువకి ఎందుకు కొంటున్నారు. పంజాబ్‌లో మండీల్లో ఎందుకు అమ్ముకుంటున్నారు?

మీరు ఆందోళన జరుపుతున్న ప్రాంతానికి వెళ్లకుండా బారికేడ్లు పెట్టారు. మీడియా సిబ్బంది కూడా నేరుగా మీ దగ్గరకు రాలేకపోతున్నారు.

ఈ దేశ అన్నదాతలకు ఇది బహిరంగ జైలుగా వుంది. చివరకు అంతర్జాతీయ సరిహద్దుల్లో కూడా ఈ తరహా బారికేడ్లు లేవు. అల్లరి మూకలు మాపై పెట్రోల్ బాంబులు విసిరారు. ఈనాటి వరకు వారి పాత్రపై ఎలాంటి దర్యాప్తు లేదు. అనేకమంది వారిని గుర్తించారు, కానీ ఒక్కరిని కూడా అరెస్టు చేయలేదు. మా ఫిర్యాదులో మేం వారి పేర్లు కూడా పేర్కొన్నాం. కానీ ఫలితం లేదు. ఈ సంఘటనకు ప్రత్యక్ష సాక్షి అయినందుకు జర్నలిస్టు మన్‌దీప్ పునియాను పోలీసులు తీసుకెళ్ళారు.

అయితే, జనవరి 29న జరిగింది మొత్తంగా ఏకపక్ష దాడి అంటారా మీరు?

మాపై దాడి చేయడానికి వారు త్రివర్ణ పతాకాన్ని ఉపయోగించారు. పోలీసుల శిబిరాలను కూడా ఉపయోగించారు. దీనిపై ప్రధాని ఎందుకు ఏమీ మాట్లాడడం లేదు? ఇది జాతీయ పతాకాన్ని అవమానించడం కాదా? అల్లరి మూకలు మహిళా శిబిరంపై దాడి చేశాయి. అక్కడ వున్న వాషింగ్‌మెషీన్ వంటి పరికరాలను ధ్వంసం చేశారు. పోలీసులు మాపై బాష్ప వాయు గోళాలను ప్రయోగించారు. అల్లరి మూకలపై కాదు.

ప్రభుత్వం చెప్పినట్లుగా దాడులకు పాల్పడింది స్థానికులేనా?

కాదు, వారు కానే కాదు. దాడి చేసినవారు కిరాయి దుండగుల్లా కనిపిస్తున్నారు. వారిలో కొంతమంది పోలీసు యూనిఫారంలో కనిపించారు. జనవరి 26 నాటి సంఘటనలను వారు ఒక సాకుగా చెబుతున్నారు. బారికేడ్ల వల్ల మీడియా, స్థానికులతో సహా ప్రతి ఒక్కరూ ఇబ్బందులు పడుతున్నారు. స్థానికులు మాకు మద్దతిస్తున్నారు, సాయపడుతున్నారు. హర్యానా ప్రజల తోడ్పాటు లేకపోతే మేం ఇంతకాలం ఇక్కడ వుండలేకపోయేవాళ్ళం. అల్లరి మూకలు ఆ ప్రాంతంలోకి రాకుండా నివారించడానికి ప్రస్తుతమున్న బారికేడ్లు ఉపయోగపడడం లేదు. ఈ కొత్త బారికేడ్లతో పోలీసులు మమ్మల్ని వేధిస్తున్నారు. పారిశుధ్యం కొత్త సవాలుగా మారింది. పారిశుధ్య కార్మికులు రాకపోకలపై, మురుగునీటి కాల్వలపై ఆంక్షలున్న కారణంగా వ్యాధుల బారిన పడే ప్రమాదం పొంచి వుంది. టాయిలెట్లు పొంగిపొర్లుతున్నాయి.

'సంయుక్త కిసాన్ మోర్చా'లో మీ సంస్థ భాగం కాదని ఒక అభిప్రాయం వుంది!?

మేమందరం కలిసే వున్నాం. ఇది ఒక విభిన్నమైన వేదిక మాత్రమే. వ్యవసాయ చట్టాలను రద్దు చేయాల్సిందే. కనీస మద్దతు ధరకు చట్టపరమైన హామీ ఇవ్వాల్సిందేనన్న డిమాండ్‌పై మేంపూర్తి ఐక్యతతో వున్నాం. ఈ నెల 6వ తేదీన దేశవ్యాప్తంగా జరిగిన 'చక్కా జామ్' కార్యక్రమంలో కూడా మేం భాగస్వాములమే. ఇది కేవలం పంజాబ్, హర్యానా సమస్య మాత్రమే కాదు. దేశవ్యాప్తంగా వున్న రైతాంగం...వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలన్న విషయమై ఒక్క తాటిపై వున్నారు. భారతీయ వ్యవసాయ రంగాన్ని కాపాడేందుకే మా ఈ పోరాటం.

# సంస్కరణా, విప్లవమా?




ఈవ్యాసానికి శీర్షికగా వున్న పేరు నేను పెట్టింది కాదు. రోజా లగ్జెంబర్గ్ అనే జర్మనీ దేశపు కమ్యూనిస్టు యువతి, అదే పార్టీలో పెద్ద నాయకుడిగా చలామణీ అవుతున్న ఎడ్వర్డ్ బెర్న్‌స్టీన్ రాసిన అస్తవ్యస్త సంస్కరణల రాతల్ని విమర్శిస్తూ తన పుస్తకానికి పెట్టిన పేరు అది.

ఈ 'రోజా'కి, వాళ్ళ మాతృభాష అయిన పోలిష్ భాషలో పేరు, 'రోసా'. రోసా అంటే పోలిష్ భాషలో అర్థం 'మంచు బిందువు' అట. రోసాని, అదే పేరుతో, ఆమె పుస్తకంలో వున్నట్టే రాస్తున్నాను. (ఈ పుస్తకం, పీకాక్ గాంధీ గారి వల్ల తెలుగు అనువాదంగా రావడం చాలా మంచిదైంది.)

సంస్కరణ అనేది, తప్పుడు పరిస్తితిల్ని మూలం నించీ మార్చడం కాక, వాటిని అలాగే వుంచి, చిన్న చిన్న మార్పులూ, పై పై మెరుగులూ దిద్దడం. 'విప్లవం' అనేది అయితే, ఎటువంటి శతృ వైరుధ్యాలూ లేని విధంగా పరిస్తితిని సమూలంగా మార్చడం. బెర్న్‌స్టీన్, పెట్టుబడిదారీ విధానాన్ని విప్లవం ద్వారా కాక సంస్కరణల ద్వారా సోషలిజంలోకి మార్చాలని ఒక సిద్ధాంతాన్ని తయారు చేశాడు. దానికే తర్వాత కాలంలో 'రివిజనిజం' అనే పేరువచ్చింది. ('రివైజ్' చెయ్యడం అంటే, సవరించడంబీ సమూలంగా మార్చడం కాదు.)

జర్మనీలో, 'సోషల్ డెమోక్రసీ' పేరుతోనే కమ్యూనిస్టు పార్టీ వుండేది. ఆ పార్టీలో ముఖ్యుడిగా వుండిన బెర్న్‌స్టీన్, మార్క్సు సిద్ధాంతానికి వ్యతిరేకి! ఎంత వ్యతిరేకి అంటే, మార్క్సు కనిపెట్టిన 'అదనపు విలువ' అనే విషయం సరైనది కాదనీ, అంటే 'శ్రమ దోపిడీ' అనేది కేవలం మార్క్స్ 'ఊహ' మాత్రమే అనీ, బెర్న్‌స్టీన్ వాదం.

బెర్న్‌స్టీన్ కూడా, సోషలిజం రావాలనే అంటాడు. కానీ, దాని కోసం మార్క్సు చెప్పింది వినక్కర్లేదనీ, అలా నడవక్కర్లేదనీ, సోషలిజాన్ని పెట్టుబడిదారీ విధానమే తెచ్చేస్తుందనీ అంటాడు. ఈ రకంగా, సోషలిజం మీద బెర్న్‌స్టీన్ రాతలన్నీ వంకర టింకర్లే, టింకర వంకర్లే.

రోసాకి, బెర్న్‌స్టీన్ మీదా, ఆ రకం వాళ్ళమీదా ఎంత ఆగ్రహమో! బెర్న్‌స్టీన్ మీద రాసిన 10 వ్యాసాల పుస్తకానికి పెట్టిన పేరే, ఈ 'సంస్కరణా, విప్లవమా?' పేరు. అంటే, దోపిడీ విధానం నించి శ్రామికవర్గం బైటపడడం, బెర్న్‌స్టీన్ చెప్పే సంస్కరణల ద్వారా సాధ్యమా, అతనికి నచ్చని విప్లవం ద్వారా సాధ్యమా?' %--% అనే అర్థంతో, రోసా పెట్టిన పేరు అది.

బెర్న్‌స్టీన్ మీద రోసా రాజకీయమైన ఆగ్రహాన్ని తీవ్రంగా చూపిస్తూ, అద్భుతమైన విమర్శలు చేసింది. రోసా, మార్క్సిజం గురించి తగినంత అవగాహనతో వుంది. పార్టీ పేరు ఎలా వున్నా, ఆ పార్టీలో సభ్యులందరూ ఒకే అవగాహనతో వుండరనీ, అవకాశవాదుల బృందాలు వుంటాయనీ, చాలా ఉదాహరణలతో చెప్పింది.

ఒకే పార్టీలో వున్నా రోసా, రోసాయేబీ బెర్న్‌స్టీన్ బెర్న్‌స్టీనే! ఇతను సోషలిజాన్ని కూడా ఒక బూర్జువా సిద్ధాంతం గానే అర్థం చేసుకున్నాడు. సోషలిజాన్ని, శ్రామికవర్గ సిద్ధాంతం అనుకోడు. అసలు ఈ మేధావిని ఆ 'సోషలిస్టు పార్టీ' ఎలా భరించిందో! ఆ పార్టీ కూడా బెర్న్‌స్టీన్ వంటిదేనా? కానీ, ఆ పార్టీలోనే 'రోసా'లు కూడా వున్నారు కదా? బెర్న్‌స్టీన్ లాంటి అవకాశవాదులూ, రోసా వంటి మార్క్సిస్టు మేధావులూ, ప్రతీ దేశపు పార్టీ లోనూ వుంటారన్న మాట!

రోసా అయితే, మార్క్సు పుస్తకాల్ని చదివి, అర్థం చేసుకుని గట్టి కమ్యూనిస్టుగా పాతికేళ్ళ వయసు నాటికే అయింది. అందుకే ఆమె బెర్న్‌స్టీన్ వంటి వాళ్ళు రాసిన తప్పుడు రాతల్ని భరించలేక, గట్టి విమర్శలు చేయగలిగింది.

'అదనపు విలువ' నీ, 'శ్రమ దోపిడీ' నీ, మార్క్సు ఎలా గ్రహించగలిగాడో, మనకి తెలిసి వుంటేనే, బెర్న్‌స్టీన్ మీద రోసా చూపిన రాజకీయాగ్రహాన్ని అర్థం చేసుకోగలం.

మానవ సమాజం, బానిసల కాలం నించీ, శ్రమలు చేసే వర్గం గానూ, శ్రమలు చెయ్యకుండానే ఇతరుల శ్రమల్ని దోస్తూ భోగాలతో జీవించే వర్గం గానూ, వందల వేల కాలాలుగా నడుస్తూ వుందనే కొత్త నిజాన్ని మార్క్సు మాత్రమే గ్రహించి చెప్పగలిగాడు. సమాజంలో మానవుల మధ్య సాగుతోన్న వర్గభేదాల్ని, శామికవర్గం గ్రహిస్తేనే, 'వర్గాల' సమాజం, 'వర్గ రహిత' సమాజంగా మారగలుగుతుందని మార్క్సు అనేక విషయాలు చెపుతాడు.

రోసా రాసిన కొన్ని విషయాలు మాత్రమే, ఈ చిన్న వ్యాసంలో చూడగలం.

సోషలిజాన్ని సాధించడానికి అవసరమైన ఆర్థిక పునాది, పెట్టుబడిదారీ సమాజంలోనే వుంది. - రోసా.

మార్క్సు రాసిన అదనపు విలువ నియమం, కేవలం ఒక 'ఊహ' మాత్రమే- అని ప్రకటించాడు బెర్న్‌స్టీన్.

రోసా జవాబు: 'మార్క్సు ఊహ, లేని దాన్ని సృష్టించడం కాదుబీ ఉన్న దాన్ని కనుగొనడమే'. -రోసా పుస్తకంలో, చాలా మంచి భావాలు దొరుకుతాయి గానీ, అనువాదంలో, 'ద్వైధీ భావం', 'సద్యః స్ఫూర్తి', 'నిరపేక్ష గణాంకాలు' వంటి ఇంకా కొన్ని మాటలు పాఠకుల్ని కొంచెం ఇబ్బంది పెడతాయి. రోసా వాక్యాలు కూడా కొన్ని చోట్ల అలాగే చేస్తాయి. అయినా, మంచి భావాల కోసం, చిన్న చిన్న ఇబ్బందుల్ని భరించక తప్పదు.

సోషలిజాన్ని సాధించాలంటే, పెట్టుబడిదారీ విధానం లోనే, కార్మికులు సహకారసంఘాలు పెట్టుకోవాలి- అంటాడు, బెర్న్‌స్టీన్. దీన్ని రోసా విమర్శిస్తుంది. కార్మికుల సహకార సంఘాలు కూడా తమ 'సరుకుల' అమ్మకాల కోసం, పనిదినం పొడిగింపులూ, శ్రమ తీవ్రతలూ, జీతాల తగ్గింపులూ, కొన్ని సార్లు కొందరు కార్మికుల్ని పనిలోనించి తీసెయ్యడాలూ వంటి మార్కెట్ నియమాలనే పాటించక తప్పదు. ఇక అది కార్మికులకు చేసేది ఏమిటి?- అని ఎంతో తార్కికంగా వివరిస్తుంది. అది, దోపిడీ వృక్షంపై పోరాటంగా గాక, దాని ఎండుటాకులపై పోరాటం మాత్రమే అంటుంది రోసా.

బెర్న్‌స్టీన్, అర్థం చేసుకున్న విషయాల్ని కూడా, గందర గోళంగానే అర్థం చేసుకుంటాడు- అంటుంది రోసా.

బెర్న్‌స్టీన్ చెప్పే సంస్కరణలు, వర్గభేదాల పునాదిని తీసివెయ్యడానికి కాదుబీ ఆ పునాది లోనే చిన్న చిన్న మార్పులు చెయ్యడానికి మాత్రమే.

క్లుప్తంగా చెప్పాలంటే, పెట్టుబడిదారీ సంబంధాలను మార్చడం, ఆ వ్యవస్తలో వున్న శాసనాల్ని కొంత మార్చడం ద్వారా మాత్రమే సాధ్యం కాదు - అంటుంది రోసా.

'సోషలిజం' దిశగా సాగవలిసిన మార్గంలో, శ్రామికవర్గ ఆచరణ ఎలా వుండాలో, ఆ దేశంలో నడిచే పార్టీ, శ్రామిక ప్రజలకు వివరిస్తూ వుండాలి.

బెర్న్‌స్టీన్, విలువ సిద్ధాంతాన్నీ, అదనపు విలువ సిద్ధాంతాన్నీ పూర్తిగా వదిలేశాడు. అందుకే, శ్రామిక దృష్టి లేకుండా, బూర్జువా ఉదార వాదంతో, రాజీల గురించే ముఖ్యంగా మాట్లాడతాడు.

బూర్జువా వర్గానికి సోషలిజాన్ని అణచాలనే దృష్టి వుండదట! -ఇది బెర్న్‌స్టీన్ సూత్రీకరణ!

బెర్న్‌స్టీన్, వర్గభేదాల శాస్త్రం గురించి పట్టించుకోడు. అతను మాట్లాడేది బూర్జువా శాస్త్రం, బూర్జువా ప్రజాస్వామ్యం, బూర్జువా శాసనాలూ, బూర్జువా నైతికతా!

'సోషలిజం' అని మాట్లాడేవాళ్ళు, సోషలిజానికి ఒక వర్గస్వభావం వుంటుందని తెలుసుకోరు- అని రోసా విమర్శ.

మార్క్సుకి పూర్వం కూడా, 'సోషలిజం' అనే ఆలోచనలు వున్నాయి. కానీ, మార్క్సు చెప్పిన సోషలిజం మాత్రమే వర్గ భేదాల్ని గ్రహించి దాన్ని నిర్మూలించే శాస్త్రీయ సోషలిజం. ఈ సోషలిజానికి గాక, ఇతర ఏ సోషలిజం వల్లా, వర్గాల విముక్తి జరగడానికి ఆస్కారం లేదు.

మార్క్సు లేని కాలంలో, బెర్న్‌స్టీన్ కొన్నాళ్ళు లండన్‌లో వున్నప్పుడు, ఎంగెల్సుకి స్నేహితుడయ్యాడు. ఇతను 'సోషలిజం, సోషలిజం' అంటూ వుంటే, ఆ మాటలు చూసి, ఇతన్ని ఎంగెల్సు కొన్నాళ్ళు ఇష్టపడ్డాడు. ఒకసారి ఏమైందంటే, మార్క్సు రాసిన ఒక వ్యాసానికి, మార్క్సు చనిపోయిన తర్వాత, ఎంగెల్సు ఒక ముందు మాట రాశాడు. ఆ వ్యాసాన్ని బెర్న్‌స్టీన్, తను నడిపిన పత్రికలో ప్రచురించినప్పుడు, ఎంగెల్సు రాసిన ముందు మాటని బాగా మార్చేశాడు. ఎంగెల్సుని విప్లవకారుడిగా గాక, రాజీలు పడే శాంతిప్రియుడిగా చేసేశాడు. ఆ పత్రికని చూసి, ఎంగెల్సు బెర్న్‌స్టీన్ మీద తీవ్రంగా మండిపడి, తన ముందుమాటని యధాతధంగా తిరిగి ప్రచురించమని చెప్పి, బెర్న్‌స్టీన్‌ని అర్థం చేసుకోవడంలో తన పొరపాటుకి బాధపడ్డాడు. %ళి%ఇది రోసా పుస్తకం లోది కాదు.

రోసా పుస్తకాన్ని చదవాలి! అర్థం కాని చోట్ల మళ్ళీ చదివి, మళ్ళీ అర్థం కాకపోతే, అప్పుడు వదిలెయ్యండి! అర్థం అయ్యే భాగాలు చాలా వున్నాయి. చాలు అవి!

రోసా బాల్యం, పిహెచ్‌డి వరకూ చదువూ, ఉద్యమాల్లో ఆమె చేరికా, ఆమె రాజకీయ కార్యకలాపాలూ వంటి అనేక వివరాల్ని పీకాక్ గాంధీ గారు 'విప్లవం ఆమె ఊపిరి' అనే పేరుతో ఒక పెద్ద ముందుమాటలో ఇచ్చారు. దానిలో ఇచ్చిన ఒక విషాద ఘటన గురించి చివరిలో ప్రత్యేకించి చెప్పుకోవాలి.

1919 జనవరిలో జరిగిన విప్లవకర ఉద్యమాన్ని అణచడానికి, అప్పటి జర్మనీ ప్రభుత్వం కిరాయి దళాలను ఉపయోగించింది. ఆ కిరాయి దళాలు లీబ్నెక్ట్ అనే విప్లవకారుణ్ణీ, రోసానీ పట్టుకుని చిత్రహింసలు పెట్టారు. ఒకడు రోసా తలపైన రైఫిల్ మడమతో బలంగా కొట్టగానే ఆమె పడిపోయింది. ఆ తర్వాత ఇంకొకడు ఆమె తలలోకి తుపాకీతో కాల్చాడు. ఆ హత్య జరిగినప్పుడు రోసా వయస్సు 48వ సంవత్సరం!

మార్క్సిస్టు విప్లవకారిణి, ఆ రకంగా, బూర్జువా ప్రభుత్వపు హత్యాకాండకు బలయ్యింది.

# విశాఖ ఉక్కును కాపాడుకునేందుకు రాజకీయాలకతీతంగా పోరాడాలి

చల్లపల్లి: (ప్రజాపాలన ప్రతినిధి )– ప్రజల ప్రాణత్యాగాలు పోరాటాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు ప్రవేటీకారణను పార్టీలకతీతంగా అడ్డుకోవాలని అఖిల పక్షం నాయకులు పిలునిచ్చారు. చల్లపల్లిలోని చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సిపిఐ సీనియర్ నాయకులు గొరిపర్తి రామారావు, అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ చేసే దిశగా అడుగులు వేస్తోందని దీనిని పార్టీల కతీతంగా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. విశాఖ ఉక్కు ప్రభుత్వ రంగ సంస్థగానే కొనసాగించాలని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. ప్రైవేటు



పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని నిలువరించేందుకు ప్రజా సంఘాలు పార్టీల నాయకులు సమైక్యంగా పోరాడాలన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ చారిత్రాత్మకమైనదని, 52 సంవత్సరాల క్రితం32 మంది బలిదానంతో ఏర్పడిన కర్మాగారం అని అనేక పోరాటాలతో సాధించుకున్న ప్రభుత్వరంగ సంస్థ అని గుర్తు చేశారు. స్టీల్ ప్లాంట్ ను నిర్వీర్యం చేసేందుకు ఉద్దేశపూర్వకంగానే కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. ప్రైవేటు వారికి సొంత ఘనులు కేటాయించిన ప్రభుత్వం ఉత్పత్తి పరంగా పురోగతి సాధిస్తున్న విశాఖ స్టీల్ ప్లాంట్ కు మాత్రం సొంత గనులు కేటాయించడం లేదని విమర్శించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షించుకునేందుకు ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. అనేక పోరాటాలకు పుట్టినిల్లయిన దివిసీమ ప్రాంతం నుంచి విశాఖ ఉక్కు పరిరక్షించుకునేందుకు మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టనున్నట్లు నాయకులు ప్రకటించారు. విశాఖ ఉక్కు కాపాడుకునేందుకు చేయవలసిన ఉద్యమానికి కార్యాచరణ రూపొందించేందుకు రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. అన్ని పార్టీల నాయకుల అభిప్రాయాలను కూడగట్టుకొని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ అవనిగడ్డ నియోజకవర్గ కార్యదర్శి అడ్డడా ప్రసాద్ బాబు, పార్టీ సీనియర్ నాయకులు మేకా నరసింహారావు, సిపిఐ రైతు సంఘం నాయకులు అట్లూరి వెంకటేశ్వరరావు, ఏ ఐ వై ఎఫ్ నాయకులు సిద్దాబత్తుల వాసు, ఆంధ్రప్రదేశ్ రైతు కార్యాచరణ కమిటీ రాష్ట్రఅధ్యక్షులు వంగల సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి రేపల్లె యోగ ప్రకాష్, సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు ఈమూరు రాంబాబు, జనార్దన్ రావు, సిపిఐ లిబరేషన్ నాయకులు పులేంద్ర రావు, జంధ్యం వెంకట నరసయ్య, రైతు కూలీ సంఘం నాయకులు లింగోతు నాగేంద్రరావు, చుక్క వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు మోర్ల రాంబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, నబీ ఘోరీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మీర్ రిజ్వాన్, జనసేన నాయకులు రాయపూడి వేణుగోపాలరావు, పసుపులేటి రవికుమార్, సామజిక కార్యకర్త దాసీ సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆఫ్రికా ఖండంలోనే ఎత్తైన శిఖరంపై జిల్లా బాలిక రిత్విక శ్రీ

- కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించిన చిన్నారి
- పర్వత శిఖరంపై జాతీయ జెండాతో పాటు జిల్లా కలెక్టర్ గంధం చంద్రుడు చిత్రాన్ని ప్రదర్శించిన రిత్విక

అనంతపురం,ప్రజాపాలనప్రతినిధి : జాతీయ స్థాయిలో అవార్డులు, రివార్డులు అందుకుంటున్న జిల్లా కలెక్టర్ గంధం చంద్రుడు ఖ్యాతి ఇప్పుడు ఖండాలు దాటింది. ఏకంగా ఆఫ్రికాలోనే ఎత్తైన పర్వతం కిలిమంజారో శిఖరాగ్రానికి ఆయన ఖ్యాతి చేరింది. జిల్లాకు చెందిన రిత్విక శ్రీ అనే 9 ఏళ్ల బాలిక కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించి పర్వతంపై జాతీయ జెండాతో పాటు కలెక్టర్ గంధం చంద్రుడు ఉన్న ఫోటోను ప్రదర్శించిందన్న వార్త సామాజిక మధ్యమాలలో దావాలనంలా వ్యాపించింది. తాడిమర్రి మండలం, ఎం.అగ్రహారం గ్రామానికి చెందిన కడపల శంకర్ కుమార్తె రిత్విక శ్రీ శుక్రవారం టాంజానియా దేశంలోని కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించింది. అనంతరం పర్వత శిఖరంపై మాతృ దేశానికి, పర్వతారోహనకు ఆర్థిక సహాయాన్ని అందించిన కలెక్టరు గంధం చంద్రుడుకు కృతజ్ఞతలు తెలుపుకుంది. 9 ఏళ్లకే ఆఫ్రికా ఖండంలోనే ఎత్తైన పర్వతాన్ని అధిరోహించిన రిత్వికపై కలెక్టర్ ప్రశంసల జల్లు కురిపించారు. కిలిమంజారో పర్వతంపై తన చిత్రాన్ని ప్రదర్శించడంపై సంభ్రమాశ్చర్యానికి గురయ్యారు. ఒక కలెక్టరుగా ప్రతిభ ఉన్న చిన్నారికి సాయం చేశానన్నారు. చిట్టితల్లి విజయంలో తనకు కూడా భాగం ఇవ్వడం రిత్విక గొప్పతనం అన్నారు. ప్రతిభ, పట్టుదల, వినయం కలగలిసిన మాణిక్యం రిత్విక అన్నారు.స్వతహాగా క్రికెట్ కోచ్ అయిన రిత్విక తండ్రి కడపల శంకర్ జిల్లా కలెక్టరుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా పర్వతారోహణ చేయడం భారం అవుతుందని కలెక్టరు గారిని సంప్రదించిన వెంటనే ఆర్థిక సహాయం అందించారన్నారు. భారత దేశం నుంచి బయల్దేరినప్పటి నుంచి ఎప్పటికప్పుడు తమ పరిస్థితుల గురించి ఆరా తీసేవారన్నారు. టాంజానియా నుంచి స్వదేశానికి వచ్చిన అనంతరం కలెక్టరుని స్వయంగా కలిసి కృతజ్ఞతలు తెలుపుకుంటామన్నారు. రిత్విక శ్రీ కిలిమంజారో పర్వతారోహణకు ఆర్థిక సహాయం చేయాలని తండ్రి కడపల శంకర్ కోరడంతో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రూ. 2,98,835 లను కలెక్టర్ గంధం చంద్రుడు చిన్నారికి అందించారు.

# వైభవంగా శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణం



వేటపాలెం, ప్రజాపాలన ప్రతినిధి: పందిళ్లపల్లిలో వేంచేసి యున్న శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణం శనివారం వైభవంగా నిర్వహించడం జరిగింది. శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ 11వ వార్సికోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం మాఘ శుద్ధ పౌర్ణమి నాడు స్వామివారి కళ్యాణం నిర్వహిస్తున్నట్లు కమిటి సభ్యులు తెలిపారు. స్థానికులు చింతకాయల శ్రీధర్ దంపతులు కళ్యాణ కర్తలుగా వివిధ అభిషేకాలు, ప్రత్యేక పూజలతో కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్న సంతర్పణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాలను ఆలయ మనేజర్ శ్రీనివాసరావు పర్యవేక్షించగా, వేటపాలెం శ్రీ కనక నాగవరపమ్మ అమ్మవారి దేవస్థానం మేనేజరు శివనాగదాసు, పందిళ్లపల్లి గ్రామ పెద్దలు అర్చకులు జి.రాజశేఖరాచార్యులు పాల్గొన్నారు.

# దళిత ముద్దు బిడ్డ కులుమాల ఏసేపు ప్రధమ వర్ధంతి

గోనెగండ్ల ప్రజాపాలన ప్రతినిధి: గొనేగండ్ల మండలం కులుమాల గ్రామ వాస్తవ్యుడు పేదల ఆశ జోతి... అయిన ఆరేకంటి ఏసెపు ప్రధమ వర్ధంతి ని స్థానిక గ్రామ ప్రజలు ఆయన ను జ్ఞాపకం చేసుకొని ఘన నివాళి జోహార్లు అర్పించారు ఇయన లేని లోటు ను ఎవ్వరు కూడా తిర్చలేరు మా గ్రామానికి ఈయన మరణం గొప్ప నష్టాన్ని తెచ్చింది ఈయన లేని ఈ సంవత్రమంతా దళితుల పైన దాడులు గొడవలు ఊరిలో ఎన్నో చెలరేగాయి ఈయన ఉన్నంత కాలం పేదలకు దళితులకు ఏ సమస్య వచ్చి న వెంటనే నేను ఉన్నాను అని దైర్యం చెప్పి న్యాయం చేసేవాడు అని స్థానికులు వ్యపోయరు ఈ కార్యక్రమంలో భాగంగా రాయలసీమ కో ఆర్డినేషన్ కమిటీ రాష్ట్ర నాయకులు రాజన్న మాట్లాడుతూ ఈయన మరణం చాలా విషాదకరం ఈ చావు మనందరికీ చెంపపెట్టు ఎందుకంటే హంతకుల ను ఇప్పటి వరకు చేదించలేని ప్రభుత్వాలు అధికారులు ఎందుకు దళితుల కోసం ఎన్ని చట్టాలు వున్నా 73సంవత్సారాల నుండి ఇప్పటి వరకు కూడా ఈ దేశం లో పేదల కు దళితులకు స్వసంత్రమ్ రాలేదు అని తెలిపారు రాజ్యాంగంలో వున్న హక్కులు సమనత్వపు హక్కు ప్రకారం సమాజంలో దళితులకు ఎక్కడ స్వసంత్రమ్ ఉంది, జీవించే హక్కు ప్రకారం ఏసేపు గారిని



బ్రతకనివ్వకుండ దారుణంగా హత్య చేసి ఆక్సడెంట్ గా శృటి%శీ%చారు పైగా అధికారులు వారి కుటుంబాన్ని ఇబ్బందుల పాలు చేశారు రిపోట్స్ ఇవ్వకుండ చాలా నెలలు స్టేషన్ ల చుట్టూ తిప్పుకున్నారు కేసు ఇంకా మిస్టరీగానే మిగిలిపోయింది ఇలాంటి పరిస్థితుల్లో పేద ప్రజలు ఏవిదంగా అధికారులను ఆశ్రయిస్తారు, ఏవిదంగా న్యాయం చేస్తారని ప్రజలు నమ్ముతారు అని తీవ్రంగా కండి%శీ%చారు ఈ హత్య కేసులో ని హంతకులను ప్రభుత్వాలు గానీ అధికారులు గాని వెంటనే చేదించక పోతే తీవ్ర స్థాయిలో ఉద్యమాలను ఉద్రిక్తం చేస్తామని హెచ్చించారు ఇయన కుటుంబానికి అండగా %ఎతీజూం%నాయకులు దండు వీరయ్య గారు ,%ఎజజూం, =జజ%, మానవహక్కుల పరిరక్షణ వేదిక తదితర నాయకులు అండగా వుంటామని న్యాయం జరిగే వరకు పోరాడతామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు రాజరత్నం, కృపనందం, కనకరాజు, పెద్దయ్య కుటుంబ సభ్యులు %ఖాణూఖ% నాగరాజు, %=జజ% రాష్ట్ర నాయకులు రాజన్న మరియు సీమ విద్యార్థి సంఘం గొనెగండ్ల మండల కమిటీ నాయకులు రాయలసీమ యువజన వేదిక కులమాల గ్రామ కమిటి సభ్యులు మరియు కులుమాల రైతు కూలీ సంఘం కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# రాజుపాలెం శ్రీ అంకమ్మతల్లి తిరునాళ్ళ



రాజుపాలెం, ప్రజాపాలన ప్రతినిధి: రాజుపాలెం శ్రీ అంకమ్మ తల్లి తిరునాళ్ళ సందర్భంగా అమ్మవారి దేవస్థానం వద్ద భక్తులకు దాహార్తిని తీర్చేం దుకు జై గణేష్ ఉత్సవ కమిటీ మరియు కేదారి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కూలింగ్ వాటర్ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో జై గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్ కే.శ్రీనివాస్, కేదారి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ కేదారి. రమేష్,దాశరధి.రామ్మోహన్ రావు, నారాయణపురపు.లక్ష్మీ నారాయణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఇంపాక్ట్ సంస్థ ఆధ్వర్యంలో మెగా పబ్లిక్ స్పీకింగ్ కోర్స్ నిర్వహణ



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి: గవర్నర్ పేట లోని పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి కార్యాలయం నందు ఇంపాక్ట్ సంస్థ ఆధ్వర్యంలో పర్సనాలిటీ డెవలప్ మెంట్ సంభంధించి పబ్లిక్ స్పీకింగ్ కోర్సు మరియు బహిరంగ వేదికలపై వక్తలు గా మాట్లాడడం ఎలా,ఎక్కడైనా స్టేజిలపై మాట్లాడడం ఎలా అనే అంశాలపై మెళకువలను ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్స్ అయిన కదం కృష్ణమూర్తి మరియు సిహెచ్. వెంకట్ గారు , పి.ఎన్.రాజ శేఖర్ గార్ల ఆధ్వర్యంలో అభ్యర్థులకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. అనంతరం విచ్చేసిన అభ్యర్థులచే మాట్లాడించడం జరిగింది. మాట్లాడిన తరువాత కొన్ని సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. పాల్గొన్న అభ్యర్థులందరూ దాదాపుగా అందరు కూడా బాగా మాట్లాడారని ఈ కార్యక్రమం నిర్వాహకులు సంతోషం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమము పూర్తయిన తర్వాత పాల్గొన్నటువంటి అభ్యర్థులు అందరికీ సర్టిఫికెట్లను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రైనర్స్ వాసు, సూర్య ప్రకాష్, ఫెసిలిటేటర్ లలిత శ్రీ గారు తదితరులు పాల్గొనడం జరిగింది .

# వాయిస్ రికార్డింగ్ చేయబడును :మిమిక్రీ ఓంకార్

గోనెగండ్ల ప్రజాపాలన ప్రతినిధి :–ఎన్నికల ప్రచారం అంటే అధికార పార్టీ, ప్రతిపక్షాలు, స్వతంత్ర అభ్యర్థులు అధికారంలోకి వస్తే వారు చేయబోయే అభివృద్ధి కార్యక్రమాలు గురించి ప్రజల్లోకి తీసుకెళ్లి,దాంతో ప్రజల మనసులు గెలుచుకోవడానికి ఎన్నికల ప్రచారం ఎంతగానో ఉపయోగపడుతుంది. అందులోనూ మున్సిపల్ ఎన్నికలు, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పర్వంలో ఎన్నికల ప్రచారం ప్రాముఖ్యత అంతా ఇంతా కాదు. ఎన్నికల ప్రచారంలో మిమిక్రీ ద్వారా వాయిస్ రికార్డింగ్ కీలకపాత్ర పోషిస్తూ ఉంటుంది. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో మున్సిపల్ ఎన్నికల్లో, ఎంపీటీసీ ఎన్నికల్లో, జడ్పిటిసి ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు గోనెగండ్ల మండలం అయ్యకొండ గ్రామానికి చెందిన మిమిక్రీ ఓంకార్ మిమిక్రీ ద్వారా వాయిస్ రికార్డింగ్ సేవలు తక్కువ ఖర్చులో అందిస్తానని తెలిపారు. కావున ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఎవరైనా అభ్యర్థులు మిమిక్రీ ద్వారా వాయిస్ రికార్డింగ్ సేవలు కావాలనుకుంటే 9640544300 నంబరును సంప్రదించాలని ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులను,ప్రజలను కోరారు.

# 2వ డివిజన్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కేశినేని నాని



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : విజయవాడ తూర్పు నియోజకవర్గం 2వ, డివిజన్లో సిపిఐ బలపరిచిన టీడీపీ కార్పొరేటర్ అభ్యర్థిని శ్రీమతి షేక్ సహేరా భాను విజయాన్ని కాంక్షిస్తూ టీడీపీ శ్రేణులతో కలిసి గుణదల సెంటర్ నుండి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని నాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని నాని మీడియాతో మాట్లాడుతూ జగన్ ఒక అసమర్ధ ముఖ్యమంత్రి అని 21 నెలల్లో జగన్మోహన్ రెడ్డి ప్రజల నడ్డి విరిచి, తన సొంత వారి సంపాదన ధ్యేయంగా పని చేస్తున్నారని, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, ఏప్రిల్ 1 నుండి విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇంటి పన్నులు, నీటి పన్నులు, డ్రైనేజ్ పన్నులు 5రెట్లు పెంచుటకు సిద్ధంగా ఉన్నది. విద్యుత్ చార్జీలు పెంచి రేషన్ కార్డులు పెన్షన్లు తొలగిస్తున్నారని,సంక్షేమ పథకాలు రాష్ట్రంలో 30 శాతం ప్రజలకు ఇచ్చి, పన్నులు పెంచి ప్రజాలందరి పైన ఆర్థిక భారం మోపుతున్నారని. మద్యపానం నిషేధం దశలవారీగా చేస్తానని చెయ్యలేకపోయింద, రాజధానిని మార్చి విజయవాడకు ద్రోహం చేయాలని చూస్తున్నారని, మూడు రాజధానులు నిర్ణయం పైన ప్రజలు తీవ్ర ఆగ్రహంగా ఉన్నారని మండిపడ్డారు .రాజధానిని మార్చడం వల్ల అన్ని రంగాల వ్యాపారులు, కార్మికులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక తన తాబేధారులు కోసం ఇసుక కృత్రిమ కొరత సృష్టించి లారీ ఇసుక రూ.5,000 నుండి రూ.25000 చేశారని,రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో విజయవాడ నగర అభివృద్ధికి, టిడిపి మిత్రపక్షమైన సీపీఐకి ఓటువేసి గెలిపించాలని కోరారు.

# వైభవంగా ముగిసిన స్వామివారి బ్రహ్మోత్సవాలు



- రెండవ అన్నవరంగా వెలుగొందుతున్న గుడ్లవల్లేరులోని సత్యనారాయణ స్వామి దేవస్థానం
- అన్నసమారాధనను ప్రారంభించిన మంత్రి కొడాలి నాని

గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి : కృష్ణాజిల్లా గుడివాడ నియోజకవర్గంలోని మండల కేంద్రమైన గుడ్లవల్లేరులో వేంచేసి ఉన్న శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామి దేవస్థానం రాష్ట్రంలో రెండవ అన్నవరంగా వెలుగొందుతోందని రాష్ట్ర పౌరసరఫరాలు , వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు ( నాని ) అన్నారు . ఆదివారం సత్యనారాయణ స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల ముగింపును పురస్కరించుకుని ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మంత్రి కొడాలి నాని ప్రారంభించారు . ముందుగా మంత్రి కొడాలి నానికి ఆలయ అర్చక స్వామి శ్రీమాన్ రొంపిచర్ల శ్రీనివాసాచార్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు . స్వామివారి శేషవస్త్రాలతో ఘనంగా సత్కరించారు . ఈ సందర్భంగా మంత్రి కొడాలి నాని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు . వేద పండితులు మంత్రోచ్చారణలతో మంత్రి కొడాలి నానిని ఆశీర్వదించారు . దాదాపు 6 వేల మంది భక్తులకు అన్నదానం చేశారు . అనంతరం మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ గుడ్లవల్లేరులోని శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామి దేవస్థానంలో 68 వ వార్షిక బ్రహ్మోత్సవాలను ఫిబ్రవరి 22 వ తేదీ నుండి 27 వ తేదీ వరకు పాంచరాత్ర ఆగమశాస్త్రానుసారంగా వైభవోపేతంగా నిర్వహించారని చెప్పారు . బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతిరోజూ ఉదయం , సాయంత్రం నిత్యాపాసన , బలిహరణ , వేదపారాయణ , స్వస్తి సంకీర్తనలు భక్త బృందం సౌజన్యంతో సాంస్కృతిక కార్యక్రమాలు , ప్రతాలు , ప్రత్యేక పూజలను నిర్వహించారన్నారు . అలాగే స్వామివారి కళ్యాణోత్సవాన్ని కూడా వైభవంగా జరిపారని కొనియాడారు . బ్రహ్మోత్సవాల్లో భాగంగా 108 కలశాలతో అభిషేకం , స్వామివారి గరుడోత్సవం భరతనాట్య కార్యక్రమాలు జరిగాయన్నారు . ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని తన చేతుల మీదుగా ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు . ప్రజల్లో ఆధ్యాత్మికత , భక్తిభావం వంటివి ఇటువంటి కార్యక్రమాల వల్ల పెంపొందుతాయన్నారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీని మంత్రి కొడాలి నాని అభినందించారు . ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గుడివాడ సత్యనారాయణ గుప్తా , ప్రముఖులు పాలేటి చంటి , మండలి హనుమంతరావు, అడబాల అప్పారావు, పొట్లూరి సత్యనారాయణ, శీరం వెంకట సుబ్బారావు, శాయన హరిప్రసాద్, ఉప్పాల రాము, కనుమూరి రామిరెడ్డి, అల్లూరి ఆంజనేయులు , పుల్లేటి పాపారావు, నారగాని శ్రీలత , జ్యోతుల వీరమ్మ, కొమ్మనబోయిన రవిశంకర్, శాయన హరిబాబు , బచ్చు ఆంజనేయులు , సింగంశెట్టి ఆదినారాయణ , ఆదియ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు

## యుటిఎఫ్ ఆంజనేయులు గారికి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు యుటిఎఫ్ మధిర శాఖ





మధిర,ఫిబ్రవరి 29, ప్రజాపాలన ప్రతినిధి : వారు మాట్లాడుతూ సేనాని, అతనో చైతన్యం, అతనో ఉషా కిరణం, నిప్పు కణం, త్యాగానికి రూపం, సేవాభావానికి ప్రతిరూపం, శత్రువులను చిత్తు చేయడంలో నేర్పరి, సంఘ ఉన్నతిలో అతనిదో ప్రత్యేక స్థానం, సమన్వయానికి చిరునామా, సమస్యా పరిష్కారంలో దిట్ట, మధిర ప్రాంత ఉపాధ్యాయుల ఇంటి మనిషి, స్నేహశీలి, ఆత్మ బంధువు ఆయనే లితాళ్లూరి ఆంజనేయులులి.ది:20.02.1963 మోటమర్రి గ్రామంలో తాళ్లూరు శేషయ్య బసవమ్మ గార్లకు నాల్గవ సంతానంగా జన్మించి ది:28.01.1984న ప్రాథమిక పాఠశాల మామునూరు, ఎర్రుపాలెం మండలం నుండి ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించి మోతుగూడెం కేంద్రంగా చింతూరు మండలం నుండి పుష్కర కాలం పాటు ఉపాధ్యాయ ఉద్యమంలో రాటుదేలి సొంత ప్రాంతం మధిర డివిజన్ నుండి రెండు దశాబ్దాల పైచిలుకు ఉపాధ్యాయ ఉద్యమ రథసారధి గా, మహిళా ఉపాధ్యాయులకు సంఘం ఇచ్చిన సోదరుడిగా, విలువలు సామాజిక స్పృహను నిత్యం విద్యార్థులకు పాఠాలుగా బోధించే ఉత్తమ సాంఘికశాస్త్ర ఉపాధ్యాయునిగా, విలువైన సేవలందించి ప్రాథమికోన్నత పాఠశాల, రాయపట్నం ప్రధానోపాధ్యాయునిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ ఈరోజు ఉద్యోగ విరమణ చేస్తున్న లితాళ్లూరి ఆంజనేయులుకు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలుపుతున్నాం. అనుక్షణం పోరాట స్ఫూర్తిని రగిలిస్తూ నిత్య చైతన్యంతో చొరవతో సమస్య పరిష్కారంలో ముందుంటూ ఉపాధ్యాయులందరికీ తలలో నాలుకలా ఉంటూ త్యాగనిరతి తో, సేవాగుణం తో, నిగర్వి గా, నిరాడంబరత తో యుటిఎఫ్ సంఘాన్నే తన ఇంటి పేరుగా మార్చుకొని అందరి నోళ్లలో ఆంజనేయులు గా ఉపాధ్యాయుల ఇంటి మనిషిలా, అందరితో మమేకమై కలిసి గడిపిన ఈ కాలం మాకు ఎప్పటికీ గుర్తుండిపోయేదే. ఈ జ్ఞాపకాలు ఉపాధ్యాయ రంగానికే పరిమితం కాక మీ లక్ష్యమైన సమసమాజ సాధనకై భావి జీవితం కొనసాగాలని కోరుకుంటూ..

## తెలంగాణ తొలితరం ఉద్యమకారుడు అండగా ఉన్న కేటీఆర్ కి ప్రత్యేక అభినందనలు:మధిర ఎంపీపీ



మధిర, ఫిబ్రవరి 29, ప్రజాపాలన ప్రతినిధి : మండల ప్రజాపరిషత్అధ్యక్షులు తమాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి కెసిఆర్ కుటుంబం అండగా ఉంది అనడానికి ఇది ఒక చిన్న ఉదాహరణ మాత్రమే. గతంలో కూడా మన కేటీఆర్ గారు ట్విట్టర్, వాట్సాప్ వంటి సోషల్ మీడియా ద్వారా తెలుసుకొని ఎంతో మంది వైద్య ఖర్చుల కోసం సహకరించటం చూశాం. అందుకే ఈ రాష్ట్రంలోనే మేధావులు, విద్యావంతులకు నా తరపున చిన్న మనవి. బంగారు తెలంగాణ నిర్మాణానికి అహర్నిశలు కష్టపడుతున్న కేసీఆర్ కుటుంబానికి, టిఆర్ఎస్ ప్రభుత్వానికి మనం అందరూ అండగా ఉండాలని మీకు చేతులెత్తి నమస్కరిస్తున్నాను.



## భారతీయ జనతా యువమోర్చా మండల కమిటీ అధ్యక్షులు వాసు

మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం, ప్రజాపాలన ప్రతినిధి : నెల్లికుదురు మండలం కేంద్రంలో నేడు %దీజేవీ% భారతీయ జనతా యువ మోర్చా మండల కమిటీ అధ్యక్షుడిగా తాళ్ల పెల్లి వాసు ను ప్రకటించడం జరిగింది ఈ ప్రకటన జిల్లా ప్రధాన కార్యదర్శి సురేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు,తదనంతరం యువ మోర్చా ఉపాధ్యక్షులు రాజేష్,నవీన్, బొల్లంప్రవీణ్, కడియం ప్రవీణ్ లను మండల ప్రధాన కార్యదర్శులుగా బాదావత్ సురేష్,భానోత్ కిషన్ లను నియమించారు ఈ ఎన్నికల్లో భాగంగా మండల పార్టీ అధ్యక్షుడు కార్ పోతుల చంద్రమౌళి గౌడ్,పంజాల దేవా రాజ్ఎడ్ల మహేష్ మహమ్మద్ ముస్తఫా బీరెల్లి సురేందర్రెడ్డి నల్లని పాపారావు పాల్గొన్నారు.

## రజకుల అభివృద్ధే లక్ష్యంగా కృషి

### తెలంగాణ రజక సంఘం జెఏసి చైర్మన్ పంజగారి ఆంజనేయులు



వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 28 (ప్రజాపాలన ప్రతినిధి ) : రజకుల అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తామని తెలంగాణ రజక సంఘం జెఏసి చైర్మన్ పంజగారి ఆంజనేయులు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సత్యభారతి వేడుక వేదికలో జిల్లా రజక సంఘం జెఏసి అధ్యక్షుడు పెద్దలాల్ రాములు అధ్యక్షతన కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇప్పటి వరకు రజకులకు ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయలేదని విమర్శించారు. ఎంపి, ఎమ్మెల్యేల ద్వారా కార్యక్రమాలు నిర్వహించి నిధులు రాబట్టుకోవాలని సూచించారు. జిల్లా హెడ్ క్వార్టర్స్ లో కమ్యూనిటి హాల్ కొరకై స్థలం, భవన నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి మండల హెడ్ క్వార్టర్స్ లో మండల కమ్యూనిటి హాల్, అధునాతన ధోబీఘాట్ల నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. జి ఓ నెంబర్ 571 నుండి ధోబీఘాట్, కమ్యూనిటి హాల్ స్థలం సడలింపు చేసి ఎంఆర్ఓ, కలెక్టర్ ద్వారా మంజూరైన సర్టిఫికెట్, స్థలాన్ని రెవిన్యూ రికార్డులో నమోదు చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రజక సంఘాల కో కన్వీనర్ మానస గణేష్, తెలంగాణ రజక సంఘాల జేఏసీ ప్రధాన కార్యదర్శి చిన్న లాల్ మల్లికార్జున, రాష్ట్ర రజక సంఘాల వైస్ ప్రెసిడెంట్ లక్ష్మయ్య, వికారాబాద్ జిల్లా రజక సంఘాల జేఏసీ కార్యవర్గం ముఖ్య నాయకులు, నియోజకవర్గ అధ్యక్షులు, జిల్లాలో గల మండల అధ్యక్షులు,మండల పరిధిలో గల గ్రామాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు రజక సంఘం ప్రజా ప్రతినిధులు, ఎంపిటిసిలు, మాజీ ఎంపిటిసిలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, వార్డ్ మెంబర్ లు, మాజీ వార్డ్ మెంబెర్ లు, రజక మహిళ నాయకురాళ్లు, విద్యార్థులు, కార్మికులు, వృత్తిదారులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు కమిటీ ఏకగ్రీవం

### అధ్యక్షుడిగా పువ్వాల అజయ్ బాబు, కార్యదర్శిగా కమటం వెంకన్న



పాలేరు,ఫిబ్రవరి 29, ప్రజాపాలన ప్రతినిధి :ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం కూసుమంచి మండల మున్నూరు కాపు పటేల్. నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొవడం జరిగింది. ఈసమావేశంలో మున్నూరు కాపు జిల్లా అధ్యక్షుడు పారా నాగేశ్వరరావు పటేల్, సెక్రటరీ కలిశెట్టి విజయకుమార్ పటేల్, రాష్ట్ర నాయకులు ఆకుల గాంధీ పటేల్, ఆధ్వర్యంలో కమిటీ వేయడం జరిగింది అధ్యక్షుడిగా. పువ్వాల అజయ్ బాబు పటేల్, కార్యదర్శిగా కమటం వెంకన్న పటేల్, కోశాధికారిగా పురం నరసింహారావు పటేల్, ఇంకా కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ కోఆర్డినేటర్ మారిశెట్టి వెంకటేశ్వరరావు పటేల్, తోట శ్రీను పటేల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ లో చోరీ..ఆంధ్రా లో అరెస్ట్



ఖమ్మం 28 ఫిబ్రవరి, ప్రజాపాలన ప్రతినిధి :తెలంగాణ రాష్టం లోని వివిధ ప్రాంతాల్లో చోరీలకు పాల్పడుతూ దర్జాగా తిరుగుతున్నా ఇద్దరు దొంగలు ఆంధ్రలో పట్టుబడ్డారు. ఖమ్మం జిల్లా వైరా లోని ద్వారక నగర్ లో ఇటీవల బారి చోరీ చేసి తప్పించుకు తిరుగుతున్న దొంగలను పట్టుకొనేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఆదివారం కృష్ణ జిల్లా నందిగామ ఏరియాలోని చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులకు దొంగ్గలు పట్టుబడ్డారు. దినేష్. ఇన్సాఫ్ మహ్మద్ అనే ఇద్దరినీ అరెస్ట్ చేసి వారినుంచి 35 లక్షల 61 వేల 650 నగదు. 40 లక్షల విలువ చేసే బంగారం వెండ ని పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు.

## ఘనంగా టైలర్స్ డే ఆవిర్భవ దినోత్సవం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట, ఫిబ్రవరి 29, ప్రజాపాలన ప్రతినిధి :పట్టణంలో భగత్ సింగ్ సెంటర్ సమీపాన, ఆదివారం నాడు టైలర్స్ డే దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట పట్టణ టైలర్స్ యూనియన్ అధ్యక్షులు, తాడేపల్లి సిద్దు, సెక్రటరీ నాళ్ల సత్యనారాయణ, గౌరవ అధ్యక్ష కమిటీ వారు మాట్లాడుతూ,అశ్వరావుపేట పట్టణంలో గత పది పదిహేను సంవత్సరాల నుంచి, టైలర్స్ కుటుంబీకులకు, టైలర్స్ కాలనీ ఏర్పాటు చేసి , టైలర్ కుటుంబాలకు ఇల్లు నిర్మించాలని, ఎన్నో సార్లు ప్రభుత్వాలకు, విన్నవించిన కార్యరూపం దాల్చలేదని వాపోయారు. తక్షణమే ప్రభుత్వం టైలర్ వృత్తి కుటుంబాలను ఆదుకోవాలని, అశ్వారావుపేట పట్టణం లో టైలర్స్ కాలనీ ఏర్పాటు చేసి ఇల్లు నిర్మించాలని, ప్రభుత్వాల ద్వారా వచ్చే సంక్షేమ పథకాలుటైలర్ కుటుంబాలకు వర్తింపజేయాలని కోరినారు. టైలర్స్ డే,సందర్భంగా పట్టణంలోని అమ్మ సేవ వృద్ధాశ్రమాన్ని సందర్శించి వృద్ధులకు పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా యు ఎస్ ప్రకాష్ రావు ,పట్టణ టైలర్స్ అధ్యక్షులు తాడేపల్లి సిద్ధూ, గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ,సెక్రటరీ నాళ్ళ సత్యనారాయణ , కొనాకళ్ల శ్రీను,, సహాయ కార్యదర్శి పి అప్పారావు ట్రెజరరీ నాగరాజు, కమిటీ సభ్యులు సర్వేశ్వరరావు స్వప్న మౌలాలి, వేముల భగవన్నారాయణ సాంబశివరావు మెహబూబ్ బి, తదితరులు పాల్గొన్నారు.

## మండుతున్న ఎండలు.. 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డు



ఖమ్మం ఫిబ్రవరి 29, ప్రజాపాలన ప్రతినిధి :తెలంగాణలో అప్పుడే ఎండలు మండుతున్నాయి. వేసవికాలం రాకముందే భానుడు ప్రతాపం చూపిస్తున్నాడు. రాష్ట్రంలో అత్యధిక ఉష్ణోగ్రతలు అదేవిధంగా మధిర మండలం సరిహద్దు ప్రాంతమైన కృష్ణా జిల్లా ఖమ్మం జిల్లా మధిరఫిబ్రవరి చివరలోనే 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డు అవుతున్నాయి. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లిలో అత్యధికంగా 39.4 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. పెద్దపల్లి జిల్లాలోని మంథని, ఖమ్మం జిల్లాలోని మధిరలో 39.3 డిగ్రీల చొప్పున రికార్డు అయింది.

## సభ్యత్వ నమోదులో జిల్లాలోనే నేలకొండపల్లి మండలం ముందు వరుసలో ఉంటుంది పార్టీ అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య



పాలేరు (ప్రజాపాలన ప్రతినిధి) ఫిబ్రవరి 28 : ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం ముజ్జుగూడెం లో తెరాస పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు మండల వ్యాప్తంగా ఐదువేల సభ్యత్వాలు నమోదు చేయడం జరిగిందన్నారు. గ్రామాల్లో యువకులు సభ్యత్వ నమోదు లో చురుకుగా పాల్గొంటున్నరన్నరు . వచ్చే నెలలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెరాస పార్టీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బ్రహ్మయ్య కోరారు.

## బిజెపి అభ్యర్థిని గెలిపించండి



మధిర, ఫిబ్రవరి 29, ప్రజాపాలన ప్రతినిధి ;ఎర్రుపాలెం మండల కేంద్రంలో మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో శాసనమండలి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్రెడ్డి ని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ ప్రభుత్వం నిరుద్యోగ, ఉద్యోగులకు చేసిందేమీ లేదని ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముక్కపాటి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రశ్నించే గొంతుకు అయినా ప్రేమేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ద్వారా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు కావేటి ధనలక్ష్మి,జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి పుప్పాల చంద్రమౌళీశ్వర రావు . బిజెపి నాయకులు నూతక్కి నరసింహారావు ,మిరియాల నాగేశ్వరరావు , ఈశ్వరయ్య ,రామకృష్ణ గౌడ్ ,ధని శెట్టి వెంకటేశ్వరరావు ,వేమా ఏడుకొండలు ,టౌన్ అధ్యక్షులు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## ఆరో రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు




అశ్వారావుపేట ఫిబ్రవరి 29, ప్రజాపాలన ప్రతినిధి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం నందిపాడు గ్రామం లో పద్ధం నాగమణి అంగన్వాడీ టీచర్ గా సేవలందిస్తూ కరోన కష్టకాలంలో కూడా తన వంతు దేశానికి సేవలందించి. గవర్నమెంటు ఆదేశాల ప్రకారం కోవిడ్ వ్యాక్సిన్ తీసుకొని. అస్వస్థకు గురైన. అది వికటించి మరణించడం జరిగింది. ఆమె కుటుంబానికి న్యాయం జరగాలని, ఆమెకు 50 లక్షల ఎక్స్గ్రేషియా కుటుంబంలో ఒకరికి గవర్నమెంటు ఉద్యోగం, మూడు ఎకరాల భూమి, డబల్ బెడ్రూమ్ ఇల్లు కట్టించి ఇవ్వాలని, ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని %వీ=ూా% ఆధ్వర్యంలో వినాయకపురం గవర్నమెంట్ హాస్పిటల్ ముందు రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో దమ్మపేట మండలం. మద్దతుగా%వీ=ూా% జిల్లా ఉపాధ్యక్షులు రాయుల పుల్లారావు, సేర్వోజిల్లా కార్యదర్శి కొవ్వలి వినోద్ కుమార్,%వీ=ూా%. నాయకులు కోట కనకారావు, మాజీ మండల అధ్యక్షుడు నార్లపాటి రామకృష్ణ, జిల్లా కార్యదర్శి కోలేటి పకీరయ్య, మండల అధ్యక్షుడు నార్లపాటి సుబ్బారావు,పద్ధం శ్రీనివాన రావు కుటుంబ సభ్యులుపాల్గొన్నారు.

## కల్వర్టు పైనుండి పడిపోయిన కంకర టిప్పర్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, గుండాల, ఫిబ్రవరి 28, ప్రజాపాలన: అదుపుతప్పి కంకర టిప్పర్ కల్వర్టు పై నుండి వాగులో పడిన సంఘటన ఆదివారం మండలంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని లింగగూడెం,రోళ్ళగడ్డ మధ్యగల మల్లన్నవాగు(ఎదర్రేవు) బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతున్న విషయం తెలిసిందే! కాగా కంకర లోడుతో వచ్చిన టిప్పర్ అన్ లోడ్ చేయగా జాకీ పనిచేయకపోవడంతో సగం కంకర అన్ లోడ్ కాగా మిగిలిన సగం కంకర లోడుతో తిరుగు ప్రయాణంలో ఇల్లందు వెళ్తున్న క్రమంలో యావలగడ్డ సమీపంలో గల తొట్టివాగు కల్వర్టు పై వాగులో పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ సురక్షితంగా బయటపడ్డారు.

## తాళ్లూరి ఆంజనేయులు కి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు



మధిర, ఫిబ్రవరి 29, ప్రజాపాలన ప్రతినిధి :వివిధ పార్టీ నాయకులు రాజకీయ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయ సేవలు సంఘంసేవలు వామపక్ష అభ్యుదయ భావాలు స్ఫూర్తిదాయకం ఆదర్శనీయం అనుసరణీయం నీతి నిజాయితీ నిబద్ధత మీకున్న సిరిసంపదలు. ఆంజనేయులు గారికి అభినందనలు అభినందనలు తెలిపారు. మధిర మునిసిపల్ ఛైర్పర్సన్ మొండితోక లత జయకర్ తెలంగాణ తెలుగుదేశంరాష్ట్ర ఉపాధ్యక్షుడు వాసిరెడ్డిరామనాథం ఆత్మ కమిటీ ఛైర్మన్ రంగు శెట్టి కోటేశ్వరరావు వాకర్స్ అధ్యక్షులు ఇరుకుల్ల బాలు మార్కెట్కో యార్డ్ ఛైర్మన్ చిత్తూర్ నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు



## మాతృదేవోభవ ఫౌండర్ గట్టి గిరికి అవార్డు

బాలాపూర్ : ప్రజాపాలన(ప్రజాపాలన ప్రతినిధి) : కొవిడ్ వారియర్ ఆఫ్ తెలంగాణ స్టేట్ అవార్డు ను మాతృదేవోభవ వ్యవస్థాపకులు గట్టి గిరికి ప్రధానం. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోనీ నాదర్గుల్ గ్రామంలో ఉన్న మాతృదేవోభవ అనాథ ఆశ్రమం వ్యవస్థాపకులు గట్టు గిరి కొవిడ్-19,కరోనా మహమ్మరి లాక్డౌన్ సమయంలో వలసకార్మికులకు నిత్యావసర సరుకులు,అనాధలకు అన్నదాన కార్యక్రమాలను వివిధ సేవా కార్యక్రమలను నిర్వహించినందుకు ఆ కార్యక్రమాలకు గుర్తింపు గా మదర్ థెరిస్సా వెల్ఫేర్ ఫౌండేషన్ ఫౌండర్%డ%చైర్మన్ కిశోర్ గారి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ సోషల్ వేల్ఫేర్ డిపార్ట్మెంట్ సెక్రటరీ ఐ.ఏ.ఎస్ రహుల్ బొజ్జ, ఐ.ఏ.ఎస్ లచ్చిరామ్ సినీ డైరెక్టర్ శంకర్ గార్ల చేతులమీదుగా హైదరాబాద్ మల్కాజిగిరి,సుమాంగళి ఫంక్షన్ హల్ లో మాతృదేవోభవ అనాధ ఆశ్రమం ఫౌండర్ గట్టు గిరికి కొవిడ్ వారియర్ ఆఫ్ తెలంగాణ స్టేట్ అవార్డు ప్రధానం చేయడం జరిగింది. గట్టి గిరి మాట్లాడుతూ.... ఈ అవార్డును అందుకోవడం చాల సంతోషంగా ఉందన్ని సేవాకార్యక్రమాలను మరింతగా విస్తృతపరచడానికి ఉత్సాహన్నిస్తుందని తెలిపారు.

## పిడీఎఫ్ రైస్ అక్రమ రవాణ.. 125 క్వింటాలు స్వాధీనం

ఖమ్మం,(ప్రజాపాలన ప్రతినిధి) 28 ఫిబ్రవరి :రేషన్ షాపుల ద్వారా నిరుపేదలకు ప్రభుత్వం పంపిణి చేస్తున్న బియ్యం అక్రమ రవాణ అవుతున్నందున టాస్క్ ఫోర్స్ పోలీసులు గట్టి నిఘా పెట్టారు అందులో భాగంగానే అక్రమ పద్దతిలో రవాణ చేస్తున్న 125 కింటాల పిడీఎఫ్ రైస్ టాస్క్ ఫోర్స్ ఏసీపీ వెంకట్రావు ఆద్వర్యం లో పోలీసులు పట్టుకొన్నారు అక్రమ రవాణ దందాకు సంబంధించిన వివరాలను ఏసీపీ వెల్లడించారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం ఎర్రగడ్డ సమీపంలో అక్రమంగా లారీలో 125 క్వింటాళ్ల రేషన్ బియ్యం తరాలిస్తున్నారనే సమాచారం మేరకు తమ టాస్క్ ఫోర్స్ సిఐ రవికుమార్, తిరుమలాయపాలెం పోలీసు సిబ్బంది తిరుమలాయపాలెం మండలం, ఎర్రగడ్డ గ్రామ శివారులో తనిఖీలు చేపట్టినక్రమం లో రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న లారీ, బోలోరో వాహనం తరసపడ్డాయని వాటిని తనిఖీ చేయటం తో బియ్యం రవాణ వెలుగులోకి వచ్చిందన్నారు. డ్రైవర్లను అదుపులోకి తీసుకొన్నమని అయితే అసలు నిందితులు పరారీలో ఉన్నారని తెలిపారు.ఖమ్మం లోని ఖానపూరం హవేలీ పోలీసు స్టేషన్ పరిధిలోని బల్లెపల్లికి చెందిన బాలకృష్ణ, తిరుమాలయపాలెం గ్రామానికి చెందిన అప్పారావుల ఆధ్వర్యంలో తక్కువ ధరలకు సేకరించిన రేషన్ బియ్యాన్ని రాజమండ్రికి తరలిస్తున్నట్లు తెలిపారు. కృష్ణ జిల్లాకు చెందిన లారీ యజమాని, డ్రైవర్ సిహెచ్ సైదులు, బొలెరో డ్రైవర్ నాగరాజు, శివాలాల్‌ను అదుపులోకి తీసుకొని స్థానిక పోలీసు స్టేషన్లో అప్పగించినట్లు ఏసీపీ తెలిపారు. తనిఖీల్లో కానిస్టేబుల్స్ హమీద్, కళింగరెడ్డి, సూర్యనారాయణ పాల్గొన్నారు.




FORM IV
(See Rule 8)
Statement about Ownership and Other Particulars about newspaper
PRAJAPALANA RNI Reg No:APTEL/2008/25531

| | |
|---|---|
| 1. Place Of Publication | VISHAKHAPATNAM |
| 2. Periodicity Of Its Publication | : DAILY |
| 3. Priniter's Name | : SAJJA DHANUNJAYA SARATH |
| Nationality | : INDIAN |
| Address | :SEHASAI PRINTERS<br>D. 3-88, CHANRA TEATRE, GOSALA<br>MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA<br>ANDHRAPRADESH |
| 4. Publisher's Name | : SAJJA DHANUNJAYA SARATH |
| Nationality | : INDIAN |
| Address | : UNYTED PUBLICATIONS<br>: D.NO: 50-16-3, RAJENDRANAGAR<br>SEETAMPETA, VISHAKHAPATNAM-10<br>ANDHRAPRADESH |
| 5. Editor's Name | : SAJJA DHANUNJAYA SARATH<br>: INDIAN<br>: UNYTED PUBLICATIONS<br>: D.NO: 50-16-3, RAJENDRANAGAR<br>SEETAMPETA, VISHAKHAPATNAM-10<br>ANDHRAPRADESH |
| 6. Name and Address of Individuals who own the newspapaer andParteners of shareholers more Than One per cent of The Total Capital | : SAJJA DHANUNJAYA SARATH<br>: UNYTED PUBLICATIONS<br>: D.NO: 50-16-3, RAJENDRANAGAR<br>SEETAMPETA, VISHAKHAPATNAM-10<br>ANDHRAPRADESH |

I SAJJA DHANUNJAYA SATATH hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Date : 28-2-2021 Sd/
Place: VISHAKHAPATNAM (SAJJA DHANUNJAYA SARATH)
Publisher


# ఏటీఎం దొంగ అరెస్ట్

ఖమ్మం.(ప్రజాపాలన ప్రతినిధి) 28 ఫిబ్రవరి :అమాయకుల అవసరాన్ని అవకాశంగా తీసుకోని ఏటీఎం లలో నగదు తస్కరిస్తున్న మోసగాన్ని ఖమ్మం నగరం లోని త్రి టౌన్ పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేశారు.పోలీస్ సిఐ శ్రీధర్ తెలిపిన వివరాలు ఇలావున్నాయి. మహబూబాబాద్ జిల్లా పెరుమాళ్ళ సంకీస గ్రామానికి చెందిన బోబ్బ వెంకటరెడ్డి అనే రైతు పురుగు మందులు కొనుగోలు చేసేందుకు ఇటీవల ఖమ్మంకు వచ్చాడు. తన అవసరాల కోసం నగదు డ్రా చేసుకునేందుకు నగరంలోని గాంధీచౌక్ ఎస్బీఐ ఏటియం సెంటర్ వెళ్ళాడు ఏటీఎంలో డబ్బు డ్రా చేస్తున్న క్రమంలో డబ్బులు రాక పోవడంతో వెనుకనే ఉన్న గుర్తుతెలియని వ్యక్తి నేను ట్రై చేస్తానని చెప్పి డబ్బులు రావడం లేదని చెప్పి వేరే ఏటీఎం కార్డ్ ఇచ్చి ఆ తరువాత రైతు ఖాతా నుండి 82 వేల రూపాయిలు డ్రా చేసుకున్నాడని తెలిపారు బాధితుల పిర్యాదు మేరకు ఏటీఎం సెంటర్ సిసి పుటేజ్ తోపాటు మోసం చేసి ఇచ్చిన ఏటీఎం కార్డ్ చిరునామా ప్రకారం విచారణ చేపట్టి సిసి పుటేజ్ ఛాయాచిత్రాల ప్రకారం అనుమానాలు వ్యక్తం అవుతున్నటు వంటి వ్యక్తి కొండబోయిన నరసింహారావు ను గాంధీచౌక్ పరిసరాల్లో అదుపులోకి తీసుకొని విచారించామన్నారు.తాజా నేరంతో పాటు ఖమ్మం త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మరో మూడు నేరాలు, ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకటి, ఇల్లందు లో రెండు నేరాలు చేసినట్లు నిందుతుడు అంగీకరించడంతో అతనిని అరెస్టు చేసే అతని వద్ద





నుండి 36,000/నగదు, పల్సర్ మోటార్ సైకిల్ స్వాధీన పర్చుకొన్నట్లు సిఐ తెలిపారు .ఏటీఎం మోసాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు తమకు చెందిన బ్యాంక్ ఖాతా విషయాలు ఎట్టి పరిస్థితిలో ఎవ్వరికీ చెప్పవద్దన్నారు ఏటీఎం సెంటర్ లలో తమ పిన్ నంబర్ కానీ ఏటీఎం నంబర్ కానీ ఇవ్వకూడదని సూచించారు. ఒక్కసారి ఏటీఎం కార్డు యంత్రలో వేసిన తరువాత ఖాతా లావాదేవీలు పూర్తిగా అయ్యేవరకు అక్కడి నుండి కదాలవద్దన్నారు ఈ మధ్యకాలంలో చాలా మంది మోసగాళ్ల చారవణిలో మేము ఫలానా బ్యాంక్ నుంచి మాట్లాడుతున్న మీ ఖాతా విషయాలు ఏటీఎం కార్డు పిన్ నంబర్లు అడిగి తెలిసికొని మీ యొక్క ఖాతా నుండి డబ్బు ఖాళీ చేసేస్తారన్నారనే విషయాన్ని గుర్తించి అప్రమత్తంగా వుండాలని అన్నారు. కాగా ఈ నేరాన్ని చేధించటంలో కృషి చేసిన ఎస్ ఐ శ్రీకాంత్ . కానిస్టేబుల్స్ మామిడల శ్రీనివాస్, హమీద్, పుల్లారావు, వరద బాబు లను, ఖమ్మం పట్టణ ఏసీపీ ఆంజనేయులు, సీఐ శ్రీధర్ అభినందించారు.

# గెలిచే సీటు తన బిడ్డకు... ఓడిపోయే సీటు పీవీ బిడ్డకా..?

## – మాజీ ఎంపీ, శేరిలింగంపల్లి ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జ్ గరికపాటి మోహన్‌రావు





శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 29, ప్రజాపాలన ప్రతినిధి : టీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీచేసేందుకు అభ్యర్థులు కరువయ్యారని, కేసీఆర్ తన కపట బుద్దిని మరోసారి రుజువుచేస్తూ మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు కుమార్తె వాణీదేవిని బలిపశువును చేస్తున్నారన, గెలిచే సీటును తన బిడ్డకు ఇచ్చి, ఓడిపోయే సీటును పీవీ బిడ్డకు ఇస్తున్నాడని మాజీ రాజ్యసభ సభ్యులు, శేరిలింగంపల్లి ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జ్ గరికపాటి మోహన్‌రావు ఎద్దేవా చేశారు. భారతీయ జనతాపార్టీ శేరిలింగంపల్లి అసెంబ్లి ఆద్వర్యంలో చందానగర్ క్రిస్టల్ గార్డెన్స్‌లో ఆదివారం రంగారెడ్డి, హైదరాబాద్, మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. శేరిలింగంపల్లి బీజేపీ ఇంచార్జ్ గజ్జల యోగానంద్ ప్రోద్బలంతో బిజెపి పార్టీలో చేరడం జరిగింది. వీరిని శేరిలింగంపల్లి మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ రాజ్యసభ సభ్యులు, శేరిలింగంపల్లి ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జ్ గరికపాటి మోహన్‌రావు మాట్లాడుతూ కేసీఆర్ అధికారంలోకి వచ్చాక అటు విద్యార్థులను ఇటు ఉద్యోగస్థులను దెబ్బతీశారని, లక్షల ఉద్యోగాలు ఇస్తానంటు యువతను నిరుద్యోగులుగా మర్చారన్నారు. పీఆర్సీ ఇప్పుడు అప్పుడు అంటూ ఉద్యోగులను ఎప్పటికప్పుడు వాడుకోని వదిలేశాడని అన్నారు. కరోనా కాలంలో కేసీఆర్ నిర్లక్ష్యం వల్ల ప్రజలు ఎంతో అవస్థలు పడ్డారని అన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న సిబ్బంది దాదాపు 3 లక్షల మంది, అదేవిధంగా దాదాపు 1 లక్ష మందికి పైగా వైద్య సిబ్బంది నేటికి కోలుకోలేని స్థితిలో ఉన్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ఇలాంటి పొరపాట్లు మల్లీ జరగరాదంటే ఇప్పుడున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతులు ఆలోచన చేసి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో దేవి ప్రసాద్‌ను ఓడించి కేసీఆర్ అహంకారాన్ని బద్దలుకొట్టిన గ్రాడ్యుయేట్‌లు ఈ సారీ అదేపంథా కొనసాగిస్తారని ఆశాబావం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే పట్టభద్రులు వాస్తవాలను గుర్తెరిగి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ మార్చి 1 నుంచి 12 వరకు ఓటర్ సమ్మేళనాలు కొనసాగుతాయని. ప్రతి 25 మంది ఓటర్లకు ఒక ప్రభారీ భాద్యత వహిస్తారని అన్నారు. ఎన్నికల తేదీ వరకు ప్రతి ఓటరును కనీసం ఐదు సార్లు కలిసేలా ప్రభారీలు చొరవ చూపాలని సూచించారు. గత ఎన్నికల్లో శేరిలింగంపల్లిలో మెజారిటీ వచ్చిందని, ఈ సారి అంతకు మించిన ఫలితాలు ఉంటాయని ఆశాబావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ బిజెపి సిద్ధాంతాలకు ఆకర్షతులైనామని, దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అద్భుతమైన అభివృద్ధికి ఆకర్షితురాలినై బీజేపీలో చేరడం జరిగిందని అన్నారు. బిజెపి రాష్ట్ర, జిల్లా, అసెంబ్లీ, డివిజన్ నాయకులతో కలిసి పార్టీ బలోపేతానికై మరియు గెలుపుకై కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అసెంబ్లీ కన్వీనర్ బుచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.బిక్షపతి యాదవ్, గజ్జల యోగానంద్, మొవ్వ సత్యనారాయణ, నరేష్, బాల్ద అశోక్, కసిరెడ్డి భాస్కర రెడ్డి, చింతకింది గోవర్ధన్ గౌడ్, రవికుమార్ యాదవ్, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, వసంత్ కుమార్ యాదవ్, తోపుగొండ మహిపాల్ రెడ్డి, రాఘవేందర్ రావు, రాజు శెట్టి, జిల్లా పధాదికారులు, పది డివిజన్ ల అధ్యక్షులు, పోటీ చేసిన కార్పొరేటర్ అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.




ఫూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అంబేడ్కర్ రాజనీతి మూవ్‌మెంట్ (ARM)
(An Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004
https://ambedkarrajaneethi.com E-mail : ambedkarrajaneethimovement@gmail.com
ఆశయాలు
ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి

1. మహిళలందరికీ అన్ని రంగాలలో జనాభా ప్రాతిపదికన 50% రిజర్వేషన్స్ కల్పించుట.
2. మీరెంత జనాభా ఉంటే మీకు అంతే రిజర్వేషన్ అనే నినాదంతో జనాభా ప్రాతిపదికన అన్ని కులాలకు చట్టపరమైన రిజర్వేషన్స్ కల్పించుట.
3. చట్టపరమైన రిజర్వేషన్స్ అమలుకు నోడల్ మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయుట.
4. ప్రైవేట్ రంగంలో నడిచే అన్ని సంస్థలలో రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయుట. వాటి వివరాలను సంస్థ నోటీస్ బోర్డులలో పెట్టి సమాచార హక్కు చట్టం (RTI ACT) పరిధిలో ఉంచుట.
5. కులనిర్మూలనలో భాగంగా జనాభా గణనలో "సమతాకులం" అనే పేరు మీద ఒక కొత్త కులాన్ని చేర్చి, వారికి ఆర్థిక, సామాజిక రంగాలలో ప్రాధాన్యతను ఇస్తూ, కులాంతర వివాహం చేసుకున్నవారికి ప్రాణ, ఆస్తి, సామాజిక రక్షణ కల్పించడానికి బాధ్యత వహించడం. కులనిర్మూలన కోసం "సమతా కులమే" ఏకైక కులంగా ఉంచుట.
6. నిరుద్యోగ నిర్మూలన కొరకు 7వ తరగతి నుండి పిజి చేసిన ప్రతి నిరుద్యోగులకు వారికి ఇష్టమైన ఉద్యోగ, వ్యాపార రంగాలలో స్టైఫండ్‌తో కూడిన శిక్షణ అవకాశాలను కల్పించుట.
7. అన్ని ప్రభుత్వ పాఠశాలలను, రెసిడెన్షియల్ స్కూల్స్‌గా మార్చి, అందరికి ఉచిత నిర్బంధ విద్యను అందించుట.
8. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరను ముందుగానే ప్రకటిస్తూ, విపత్కర పరిస్థితుల్లో కౌలు రైతు / రైతుకు నష్టపరిహారం చెల్లించుట.
9. భూమి లేని రైతులందరికి నాలుగు ఎకరాల భూమి ఇచ్చుట
10. భారతదేశ ఆర్థిక అభివృద్ధిలో ప్రతిపౌరుడిని భాగస్వామిగా చేస్తూ దేశం వదిలి పారిపోని బహుజనులకు వారి వ్యాపార వ్యవసాయ రంగాలకు గాను రూ. 2,00,000/- (అక్షరాలా రెండు లక్షల రూపాయలను) హామి లేని ఋణాన్ని కేవలం ఆధార్ కార్డు ఆధారంగానే ఇచ్చి, చెల్లింపులనంతరం రెట్టింపు ఋణాలిచ్చి ప్రోత్సాహించుట.
11. రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి చిరు ఉద్యోగి వరకు అందరూ విధిగా ప్రభుత్వ ఆసుపత్రిలోనే చికిత్స చేయించుకొనుట.
12. ప్రతి పూరిగుడిసెను విశాలమైన వీదులలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పక్కా గృహాలను నిర్మించుట.
13. అన్ని సమస్యలకు మూలకారణం అయిన "మద్యపానాన్ని" పూర్తిగా నిషేదించుట.
14. మతం మారినా కులం మరాదు కాబట్టి రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛను ఎస్సీలకు వర్తింపచేయుట.
15. కార్మికులకు, కర్షకులకు, వలస కూలీలకు, వ్యవసాయ కూలీలకు, రూ. 50,00,000/- విధిగా జీవిత భీమాను కల్పించుట.
16. కుటీర పరిశ్రమలను పెట్టాలనే ఆసక్తివున్నవారికి మౌలిక వసతులు కల్పించి, వాటిని అద్దెకిచ్చి వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించుట.
17. భూమిలేని ముస్లింలకు, క్రిస్టియన్‌లకు మరియు హిందువులకు ఆయా సంస్థల ఆధీనంలో గల భూములను పంచుట.
18. దేవాదాయ భూములను, భూమిలేని పేద రైతులకు కౌలుకు ఇచ్చుట.
19. రాష్ట్ర పోలీస్ వ్యవస్థను ఒక ప్రత్యేక సంస్థగా రూపొందించుట.
20. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చి సమోదైన ప్రతి ఒక ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా కు చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా ప్రపోర్షనేట్‌గా ప్రభుత్వ అడ్వర్టైజ్‌మెంట్స్‌ను ఇచ్చి ప్రోత్సాహించుట.
21. రాజకీయ, వ్యాపార, ఉద్యోగ రంగాలలో లంచం ఇచ్చే అవినీతి పరులను పాము కంటే విషపూరితమైన వ్యక్తిగా భావించుట.
22. ఎన్నికల్లో డబ్బులు పంచే వ్యక్తులను, ఆయా కుటుంబాలను ఎన్నికల్లో పోటీ చేయకుండా, పోటీకి అనర్హులుగా ప్రకటించుట. రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్ రద్దు చేయుట.

బహుజన రాజ్యాధికారం తోనే - దేశాభివృద్ధి సాధ్యం.
ఇటువంటి విలువైన అంశాలు ఇంకా ఏవైనా ఉంటే మా దృష్టికి తీసుకురండి.
ఫూలే-అంబేడ్కర్ రాజ్యాధికార సమితిలో భాగస్వాములుగా చేరేందుకు బహుజనులందరికీ ఆహ్వానం
జై భీమ్,జై ఫూలే, జై భారత్

# ‘పుష్ప’రాజ్ గెటప్స్ మామూలుగా లేవుగా..!



అల్లు అర్జున్ – సుకుమార్ కాంబో లో రాబోతున్న ‘పుష్ప’.. ఏదో విధంగా తరచూ వార్తల్లో నిలుస్తోంది. ఆ విధంగా సినిమాకు మంచి ప్రమోషన్ లభిస్తోంది. ఆంధ్రప్రదేశ్ లోని మారేడు మిల్లి అటవీ ప్రాంతాల్లో షూటింగ్ జరిగనన్ని రోజులూ అక్కడి స్థానికులను బన్నీ కలుసుకున్నాడు. ఆ తర్వాత షూటింగ్ ముగించుకొని వెళ్తుండగా ఖమ్మం జిల్లాలోనూ ఫ్యాన్స్ తో ముచ్చటించాడు. ఆ ఫోటోలు వైరల్ అయ్యాయి. ఇప్పుడు తమిళనాడులోని తెన్కాసి లో పుష్ప షూటింగ్ జరుగుతోంది. అక్కడి నుంచి లేటెస్ట్ ఫొటో ఒకటి రిలీజ్ అయ్యింది. ఈ పిక్ లో బన్నీ స్టైలిష్ స్టార్ గా కనిపిస్తుండడం గమనార్హం. ఇప్పటి వరకూ రిలీజ్ అయిన అల్లు అర్జున్ చిత్రాలు అచ్చమైన స్మగ్లర్ గా మొరటు వ్యక్తిగా కనిపించాయి. కానీ.. ఈ ఫొటోలో లేటెస్ట్ లుక్ లో అదరగొడుతున్నాడు. ఈ ఫొటోలో ఓ అభిమానితో ముచ్చటిస్తున్నాడు బన్నీ. స్టైలిష్ స్టార్ ను షూటింగ్ స్పాట్ లో కలిసినప్పుడు తీసిన ఫొటో ఇది అని ఆ ఫ్యాన్ సోషల్ మీడియాలో షేర్ చేశాడు. ఈ సందర్భంగా ఓ సాధారణ వ్యక్తిలాగే తనతో బిహేవ్ చేశాడని ఇది చాలా గొప్ప విషయమని సదరు అభిమాని పేర్కొన్నాడు. కాగా.. బన్నీ కెరీర్లోనే తొలి పాన్ ఇండియా మూవీ అయిన పుష్ప.. దాదాపు 170 కోట్ల భారీ బడ్జెట్ తో రూపొందుతోంది. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమాను.. ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నాడు సుకుమార్. ఆగస్టులో ఈ చిత్రాన్ని రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్.

# సలార్ రిలీజ్ తేదీ: అనుకున్నదొక్కటి అయినదొక్కటీ!




2021-22 మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా మూవీస్ జాబితాలో ఇప్పటికే సలార్ పేరు మార్మోగుతోంది. డార్లింగ్ ప్రభాస్ కథానాయకుడిగా కేజీఎఫ్ ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ వరల్డ్ వైడ్ బాక్సాఫీస్ ని షేక్ చేయడం ఖాయమని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. ఓవైపు కేజీఎఫ్ చాప్టర్ 2తో సంచలనాలకు సిద్ధమవుతున్న ప్రశాంత్ నీల్ డార్లింగ్ ప్రభాస్ ని అండర్ వరల్డ్ డాన్ గా ఆవిష్కరించే ప్రయత్నంలో ఉండడంతో సలార్ పై మాస్ ఫ్యాన్స్ లో గొప్ప టాక్ నడుస్తోంది. అలాగే ట్రేడ్ లో బిజినెస్ పరంగానూ క్రేజు నెలకొంది. ఇక ఈ క్రేజీ చిత్రంలో శ్రుతి హాసన్ కథానాయికగా నటిస్తోంది. సలార్ బృందం ఆదివారం విడుదల తేదీ ప్రకటిస్తామని వెల్లడించినప్పటి నుంచి ప్రభాస్ అభిమానుల్లో క్యూరియాసిటీ అంతకంతకు పెరిగింది. అభిమానులు చాలా ముందు నుంచే సోషల్ మీడియాలో ఛ సాలార్ మరియు ఛ ప్రభాస్ అనే హ్యాష్ ట్యాగ్ లను ట్రెండ్ చేశారు. అలాగే సంక్రాంతి 2022 రిలీజ్ అంటూ ఊదరగొట్టేశారు. కొన్ని మీడియాల్లోనూ ఇదే వైరల్ అయ్యింది. అయితే అనుకున్నదొక్కటి అయినదొక్కటి! అన్న చందంగా ఈ సినిమా సంక్రాంతి రేసులో లేనే లేదన్న సమాచారం తాజాగా అధికారికంగా వెల్లడైంది. అంతేకాదు .. సమ్మర్ కానుకగా సలార్ ఏప్రిల్ 14న రిలీజ్ కానుందని చిత్రబృందం ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా ఛ సలార్ తిరుగుబాటు .. 2022 ఏప్రిల్ 14న. మేము వేడుకలు జరుపుకో వడానికి వేచి ఉండలేం... మీ అంద రితో అంటూ ప్రశాంత్ నీల్ ట్వీట్ చేశారు. ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది. ప్రభాస్ – శ్రుతి జంటపై కీలక చిత్రీకరణ సాగుతోంది. ఇప్పటికే లీకైన ఫోటోలు వీడియోలు కూడా సోషల్ మీడియాల్లో వైరల్ అవుతున్నాయి. సలార్ తో పాటు ప్రభాస్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీ. రాధేశ్యామ్ రిలీజ్ చేయడంతో పాటు.. తదుపరి నాగ్ అశ్విన్ సైన్స్ ఫిక్షన్ సినిమా.. ఓంరౌత్ ఆదిపురుష్ చిత్రీకరణలతో బిజీగా ఉండనున్నాడు.

# వ్వాట్! స్మార్ట్ ఫోన్‌లో వకీల్ సాబ్ స్ట్రీమింగ్!!



కరోనా మహమ్మారీ తెలుగు ప్రేక్షకుల మైండ్ సెట్ ని అమాంతం మార్చేసిందని ప్రచారమైంది. ఓటీటీలకు అలవాటు పడిన జనం థియేటర్లకు వెళ్లరని భావించారు. కానీ అదంతా ట్రాష్ అని తేలిపోయింది. జనం థియేటర్లకు వెళ్లి చూస్తారు. అలాగే ఓటీటీల్లోనూ వదిలి పెట్టరు అని రుజువవుతోంది. ఒకటికి పదిసార్లు సినిమా వీక్షణ అలవాటు ఉన్న తెలుగు ప్రేక్షకులు దేవుళ్లతో సమానం అని పోల్చేది ఇందుకే. సంక్రాంతి సినిమాలతో పాటు వారం వారం రిలీజవుతున్న సినిమాల్ని థియేటర్లకు వెళ్లి చూడటం హోప్ ని పెంచింది. తదుపరి వరుసగా ఓటీటీ రిలీజ్ లకు సిద్ధమవుతున్న వాటి కోసం ఆసక్తిగానే వేచి చూస్తున్నారు. క్రైసిస్ నెమ్మదిగా సద్దుమణుగుతుండడంతో టాలీవుడ్ పుంజుకుంటోంది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన వకీల్ సాబ్‌ని థియేటర్లలో వీక్షించాలన్న ఆసక్తి ఇప్పటికే ప్రేక్షకాభిమానుల మైండ్ లో ఉంది. ఈ చిత్రం 9 ఏప్రిల్ 2021 న తెరపైకి వస్తోంది. అలాగే ఓటీటీతో పాటు శాటిలైట్ డీల్ కూడా ఇప్పటికే పూర్తయింది. ప్రఖ్యాత ఓటీటీ దిగ్గజం అమెజాన్ ప్రైమ్ వీడియో డిజిటల్ హక్కులను దక్కించుకోగా.. జీసినిమాస్ శాటిలైట్ రైట్స్‌ని దక్కించుకుందని తెలిసింది. ఈ చిత్రం మే చివరి వారంలో ఈ వేదికలపై అందుబాటులోకి వస్తుంది. తాజా సమాచారం ప్రకారం... థియేటర్లలో విడుదలైన యాభై రోజుల తర్వాతే సినిమా ఓటీటీలోకి వస్తుంది. ఆ మేరకు నిర్మాతలు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇటీవల రామ్ నటించిన రెడ్ 40రోజుల్లో అందుబాటులోకి వచ్చేసింది. క్రాక్ కూడా త్వరగానే ఓటీటీల్లోకి వచ్చేయగా.. విజయ్ నటించిన అనువాద చిత్రం మాస్టర్ కూడా ఓటీటీలోకి కేవలం మూడు వారాల్లోనే వచ్చేసింది. దీంతో డిజిటల్ రిలీజ్ వ్యవహారం మరోసారి ఆందోళనకు కారణమైంది. ఇక వకీల్ సాబ్ ని కూడా అలా తొందరగా ఓటీటీల్లో వచ్చేయకూడదని పవర్ స్టార్ అభిమానులు కోరుకుంటున్నారు. ఆ క్రమంలోనే నిర్మాతలు 50 రోజుల నియమాన్ని పాటిస్తున్నారని తెలిసింది. వకీల్ సాబ్ చిత్రానికి వేణు శ్రీరామ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం లో శ్రుతి హాసన్ కథానాయిక. అంజలి– నివేదా థామస్– అనన్య నాగల్ల తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. దిల్‌రాజు– బోనీకపూర్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

# సెన్సేషనల్ టైటిల్‌ని లాక్ చేసిన ఉప్పెన హీరో!



అవును.. ఉప్పెన చిత్రంతో సెన్సేషనల్ హిట్టందుకున్న వైష్ణవ్ తేజ్ .. ఇప్పుడు తన రెండో సినిమాకి అంతే సెన్సేషనల్ టైటిల్ ని లాక్ చేశాడు. ఆ మేరకు దర్శకుడు క్రిష్ వద్ద స్పష్టమైన సమాధానం ఉందని తెలిసింది. రకుల్ ప్రీత్ – వైష్ణవ్ తేజ్ ప్రధాన పాత్రల్లో క్రిష్ తెరకెక్కిస్తున్న తాజా మూవీ టైటిల్ ఫిక్సయ్యిందని ఫిలింనగర్ లో గుసగుసలు వినిపిస్తున్నాయి. నిజానికి ఈ సినిమాకి కొండపొలం అనే టైటిల్ ని ఫైనల్ చేశారని ఇంతకుముందు ప్రచారం సాగింది. కానీ క్రిష్ బృందం ఆలోచన మారిందట. జంగిల్ బుక్ అనే టైటిల్ ని లాక్ చేసారనేది తాజా సమాచారం. అయితే దీనికి సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మహమ్మారీ లాక్ డౌన్ సమయంలో ఈ చిత్రం ప్రధానంగా హైదరాబాద్ – వికారాబాద్ అడవుల్లో చిత్రీకరించారు. ప్రస్తుతం ఈ సినిమా టాకీ చిత్రీకరణ పూర్తయి నిర్మాణానంతర పనులు సాగుతున్నాయి. ఈ సినిమా కథాంశంతో పాటు.. వీఎఫ్ ఎక్స్ కూడా మెస్మరైజ్ చేస్తుందని సమాచారం. ఆగస్టులో సినిమా రిలీజ్ కానుంది. ఈ చిత్రం ప్రముఖ రచయిత సన్నాపురెడ్డి వెంకట్రామి రెడ్డి ప్రశంసలు పొందిన పుస్తకం కొండపోలం ఆధారంగా రూపొందింది.

# యాక్షన్ సీన్‌ను తలపించేలా రోప్స్‌తో లిప్ లాక్ సీన్



సొట్టబుగ్గల సుందరి తాప్సి ప్రస్తుతం లూప్ లపేటా చిత్రంలో తాహిర్ రాజ్‌తో కలిసి నటిస్తోంది. సినిమాలో ఈ అమ్మడు రొమాంటిక్ సీన్స్‌లో రెచ్చి పోయింది. ముఖ్యంగా గోవాలో జరిగిన షూటింగ్ విషయమై హీరో తాహిర్ మాట్లాడుతూ తాప్సి పై ప్రశంసలు కురిపించాడు. ఒకసారి స్క్రిప్ట్ కు ఓకే చెప్పిన తర్వాత మళ్లీ వెనుదిరిగి చూసుకోకుండా దర్శకుడు ఏది చెప్తే అది చేస్తూ ఉంటుంది. లాక్ డౌన్ సమయంలో పూర్తిగా ఇంటికే పరిమితం అయిన నేను డిప్రెషన్ కు గురి అయ్యాను. ఆ సమయంలో గోవా షెడ్యూల్ లో తాప్సితో రొమాంటిక్ సీన్స్ చేయడంతో పాటు ఆమెతో కలిసి నటించడంతో నా డిప్రెషన్ మొత్తం పోయింది. ఒక్కసారిగా నాది ఫ్రెష్ మైండ్ అయినట్లుగా అనిపించింది. సినిమాలో ఒక ముద్దు సీన్ ఉంటుంది. దానిని రోప్ సాయంతో చేయడం జరిగింది. సహజంగా యాక్షన్ సీన్స్ ను రోప్ సాయంతో చేస్తూ ఉంటాం. కాని ఆ కిస్ సీన్ ను మాత్రం యాక్షన్ సీన్స్ మాదిరిగా రోప్ సాయంతో గాల్లో చేయడం జరిగింది. షూటింగ్ చేస్తున్న సమయంలో ఆ సన్నివేశం చాలా బాగా అనిపించింది. ప్రేక్షకులు దాన్ని ఎలా రిసీవ్ చేసుకుంటారో చూడాలి. గోవా బీచ్ సన్నివేశాలను నేను మర్చి పోలేకుండా ఉన్నాను అంటూ తాప్సి జ్ఞాపకాల్లో తేలిపోతున్నట్లుగా చెప్పాడు. వీరిద్దరి కాంబో సీన్స్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని ఇండస్ట్రీ వర్గాల వారు నమ్మకంగా చెబుతున్నారు. మొత్తానికి మొదటి సారి తాప్సి రొమాంటిక్ సీన్స్ లో రెచ్చిపోయి నటించింది. మరి దీనికి ఎలా ప్రేక్షకులు రిసీవ్ చేసుకుంటారో చూడాలి.

# ఆర్జీవీ డీకంపెనీతో పెట్టుకుని బుక్కైంది!




నైనా గంగూలీ .. పరిచయం అవసరం లేదు. ఆర్జీవీ డిస్కవరీగా ఇప్పటికే సుపరిచితం ఈ బ్యూటీ. రాముజీ తెరకెక్కించిన – వంగవీటి – సినిమాలో రత్నకుమారి పాత్రలో నటించి మెప్పించిన ఈ భామ ఆ తర్వాత ట్రెడిషన్ కి భిన్నంగా గ్లామరస్ పాత్రలతో మెరిపిస్తోంది. ఇంతకుముందు ఆర్జీవీ కాంపౌండ్ లోనే – బ్యూటిఫుల్ – అనే సినిమా లో నటించింది. నైనాలో కాకలు పుట్టించే హీట్ కి కుర్రకారు గుండెల్లో గుబులు రేగింది. అటుపైనా వరుసగా సోషల్ మీడియాల్లో వేడెక్కించే ఫోటోలను షేర్ చేస్తూ ఫాలోయింగ్ పెంచుకుంటోంది ఈ బ్యూటీ. తదుపరి బ్యూటిఫుల్ ని మించి – డేంజరస్ – అంటూ లెస్బియన్ కాన్సెప్ట్ ఉన్న సినిమాతో వేడి పెంచనుంది. – జోహార్ – అనే వేరొక మూవీలోనూ నాయికగా నటించిన ఈ బ్యూటీ వరుసగా ట్రీటివ్వనుందిట. ఆర్జీవీ డీ కంపెనీ.. నైనాకు కావాల్సినంత పబ్లిసిటీ నిస్తోంది. తనని క్రేజీగా ప్రమోట్ చేస్తోంది. ఇక నైనా వరుస ఫోటోషూట్లు ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారాయి. తాజాగా అగ్గిరాజేసే లుక్ తో అభిమానులకు ఇన్ స్టా వేదికగా ట్రీటిచ్చింది నైనా. దేబశిష్ మిత్రా ఫోటోగ్రఫీలోని రేర్ ఫోటో ఇది. మేక్ ఇట్ లుక్ ప్రెట్టీ.. బట్ ట్రైన్ ఇట్ టు కిల్ అన్న వేడెక్కించే క్యాప్షన్ ని జోడించింది. ప్రస్తుతం అభిమానులు వైరల్‌గా షేర్ చేస్తు న్నారు. అయితే ఆర్జీవీ డీ కంపెనీతో పెట్టుకున్న ఈ అమ్మడికి సక్సెస్ ఎప్పటికి వస్తుంది? అన్నదే సందేహం!

# పెళ్లి ఎప్పుడో చెప్పేసిన బుల్లి తెర ఆటంబాంబ్



తెలుగు బుల్లి తెరపై సుమ తర్వాత అంతటి ఎనర్జిని సమయస్ఫూర్తిని చూపించే యాంకర్ ఎవరు అంటే అందరు ఠక్కున చెప్పే పేర్లలో శ్రీముఖి ముందు ఉంటుంది అనడంలో సందేహం లేదు. ఆమె హై ఓల్టేజ్ ఎనర్జీ అందరికి ఆదర్శం అనడంలో సందేహం లేదు. అద్బుతమైన వాక్చాతుర్యంతో పాటు మంచి ఫిజిక్ మరియు ఆకట్టుకునే రూపం ఉండటం తో యాంకర్ గానే కాకుండా వెండి తెరపై కూడా శ్రీముఖికి ఆఫర్లు వస్తున్నాయి. తన ఎక్కువ దృష్టి బుల్లి తెరపైనే పెట్టే శ్రీముఖి పెళ్లి విషయమై ఇటీవల ఒక టాక్ షో లో క్లారిటీ ఇచ్చేసింది. ఆమె మాటల ప్రకారం పెళ్లి ఇప్పట్లో కాదని తేలిపోయింది. అలాగే తానేం ప్రస్తుతం రిలేషన్ లో లేను అంటూ చెప్పేసింది. ప్రస్తుతం తన కెరీర్ పరంగా తాను చాలా సంతోషంగా ఉన్నాను. మరో మూడు నాలుగు సంవత్సరాల వరకు పెళ్లి విషయమై తాను ఆలోచించాలని భావించడం లేదు అంటూ క్లారిటీ ఇచ్చింది. పెళ్లి విషయమై తాను ఇప్పటికే క్లారిటీతో ఉన్నాను. 31 లో పడ్డ తర్వాత పెళ్లి చేసుకుంటాను అంటూ చెప్పిన శ్రీముఖి తాను పెళ్లి చేసుకోబోతున్న వాడు యాక్టివ్ గా ఎనర్జిటిక్ గా ఉండాలి. నన్ను ఎక్కువగా గారాబం చేస్తూ ఉండటంతో పాటు నాకు ఫ్రీ స్పేస్ ను కల్పించాలంటూ పేర్కొంది. 2025 వరకు శ్రీముఖి పెళ్లి గురించి ఇక మీడియాలో వార్తలు ఉండకపోవచ్చు.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar,Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16, Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com